THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102090

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

Regd. No. H 97

గోలకొండ పత్రిక చందాలు

సంవత్సరానికి	[illegible]
ఆరు నెలలకు	[illegible]
మూడు నెలలకు	[illegible]
విడిగా	[illegible]
ఆదివారం మాత్రం	[illegible]
మూడు నెలలకు	[illegible]

సంపుటి: 19 సంచిక: 101 హైదరాబాదు గురువారం 21-4-1966 4 పేజీలు 7 పైసలు

శ్రీ సాయిబాబా ప్రసన్న : శుభవార్త!

ఆంధ్ర ప్రఖ్యాత జ్యోతిష్కులు

హైదరాబాద్ పురజనులకోసం పై కొద్దిరోజులవరకు ఉందురు. హోటల్ బృందావనము రూమ్ నంబరు 40, టెలిఫోన్ 44581

వీరు అన్మశక్తి చేత ముఖచూచి అద్భుతముగా జ్యోతిష్యం చెప్పగలరు హస్తము, జాతకము వ్రాయుట చూచి చెప్పుటలో పేరుగాంచియున్నారు. వీరి ప్రత్యేకత దుష్టగ్రహ సర్వవ్యాధులకు శాంతిచేయుటలో అరితేరిన నిపుణులు. వీరి అన్మశక్తి చేత తనచేతి నుంచి దైవప్రసాదం విభూది ఇవ్వటంలో సందేహం లేదు.

ఆత్యయిక పరిస్థితి, రక్షణ నిబంధనల తొలగింపు

1967 ఎన్నికలకు రిపబ్లికన్ పార్టీ కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

అఖిలభారతరిపబ్లికన్ పార్టీ పంచమ వార్షిక సమావేశం ఢిల్లీలో ఏప్రిల్ 29 నుంచి మే 1వ తేదీ వరకూ జరుగుతుంది. 1967 సాధారణ ఎన్నికలకు గాను కాంగ్రెస్‌ను ఓడించటమే లక్ష్యముగా వివిధ ప్రతిపక్ష వర్గాలతోపాటు పనిచేయవలసిన విషయమై ఈ సమావేశంలో తుది నిర్ణయాలు జరుగుతాయని తెలుస్తున్నది.

ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, మహారాష్ట్రల్లో విశేష ప్రజాదరణ పొందుతున్న సంయుక్త సోషలిస్టు పార్టీతో ఎన్నికలపొత్తు జరుపుతోటానికి మాత్రం కొందరు నాయకులు సుముఖంగాఉన్నట్లు తెలుస్తున్నది.

అతివాదులూ, మతైక పక్షాలు, కమ్యూనిస్టులనువదలి సంయుక్త సోషలిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీ పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ ఫార్వర్డు బ్లాకుల్లో పాతుకలుపుకోటానికి కొందరు నాయకులు సుముఖముగా ఉన్నట్లు తెలుస్తున్నది.

రిపబ్లికన్ పార్టీ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ బి. పి. మౌర్య ఇటీవల సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరాలని నిర్ణయించటము ఓటిధంగామంచిదే జరిగిందని, రానున్న ఎన్నికల్లో ఎస్.ఎస్.పి. రిపబ్లికన్‌లు సంయుక్తంగా కాంగ్రెసును ప్రతిఘటించటానికి ఇది మంచి అవకాశమని రిపబ్లికన్ నాయకులు భావిస్తున్నారు.

(యు పి యస్)

బంగారు బాండ్ల పథకానికి 11861 కిలోల బంగారం

అమ్మినటు ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

జాతీయ రక్షణ రిమిటెన్సు స్కీము క్రింద, 1966 వ సంవత్సరం మార్చి 31 వ తేదీకి 41 కోట్ల రూపాయలు నిధి చేకూరినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ 1965-66 వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

బంగారు బాండ్ల పథకానికి, 1966 మార్చి 31 వ తేదీకి 11.861 కిలో గ్రాముల బంగారం లభించినదనీ, ఈ స్కీము ఈ సంవత్సరం 31 వ తేదీతో ముగుస్తుందనీ నివేదికలో వివరించబడింది.

ఆబిడ్ రోడ్డువద్ద టాక్సీ డ్రైవర్ల అఘాయిత్యం

హైదరాబాదు, ఏప్రిల్ 20

నేటి ఉదయము వేకువజామున ఆబిడ్ రోడ్డు సమీపములో ఆర్టరు టాక్సీడ్రైవర్లు ఆంధ్రీ ప్రాంతము నుండివచ్చిన ఒకరిపైదాడిచేసి ఆతని వద్దగల రు. 1010 లాగుకున్నారు. ఆతనికి వారికి జరిగిన ఘర్షణలో ఆతనికొన్నిపండ్లు విరిగినవి.

ఇతను ఉదయము వెళ్ళుతుండగా రోడ్డుప్రక్క టాక్సీకార్లు అవుకొని ఉన్న ఆర్టరు డ్రైవర్లు ఆతన్ని అటకాయించి రు. 1010 లాగుకున్నారు. ఎదిరించగా వారు పైబడికొట్టారు. నగర పోలీసుకు ఈ సమాచారం అందగానే వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. ఐదుగురు టాక్సీడ్రైవర్లను అరెస్టు చేశారు. ఆరోపితను ఇంకాదొరకలేదు. లాగుకున్న రూపాయలు పట్టుబడినవి.

820 క్వింటల్ ఆవడ్లు, బియ్యం పట్టుబడి

హైదరాబాదు, ఏప్రిల్ 20

ప్రత్యేక పోలీస్ కార్యనిర్వాహక ఇన్‌స్పెక్టర్ శ్రీపూర్ణచంద్రరావు ఖమ్మానికి సమీపంలోగల ఆకిగండ్లపాడు గ్రామంలోని కొన్ని బియ్యం మరియు పిండిమిల్లుల సోదాచేసి 820 క్వింటల్ ల వడ్లను బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు. ఈనందర్భంగా ఇద్దరు అరెస్టుచేయబడినారు. రు. 8 వేల విలువచేసే ఈఆహార ధాన్యాలు బ్లాక్ మార్కెట్ చేయబడినట్లు కనుగొనబడింది.

ఇండో-నేపాలీస్ సరిహద్దులలో సరుకుల దొంగ రవాణా పై నిఘా

న్యూఢిల్లీ ఏప్రిల్ 20

భారత - నేపాలు సరిహద్దులవెంబడి సరుకుల దొంగ రవాణాను అరికట్టటానికి తమ ప్రభుత్వం సర్వ సిద్ధంగా ఉందని నేపాలు ప్రధాని శ్రీ సూర్య బహదూర్ థాపా వెల్లడించారు.

ఈ విషయమై పటిష్ఠమయిన ఇండో ఐస్టు కార్యక్రమాల్ని గూర్చి శ్రీ థాపా ఉత్తర ప్రదేశ్, బీహార్ ముఖ్యమంత్రులతో సమాలోచనలు జరుపుతారని తెలుస్తున్నది.

భారత నేపాల్ సరిహద్దుల ప్రాంతములో సంఘ విరుద్ధశక్తులు తెలేగ కుండా నేపాల్ ప్రభుత్వం తగు కట్టుదిట్టాలు చేసిందని శ్రీ థాపా పేర్కొన్నారు.

ఈ విషయమై సరిహద్దు నేపాల్, బీహార్, ఉత్తర ప్రదేశ్ జిల్లాల అధికారులు తరచు సమావేశమై, తమ కృషిలో జరుగుతున్న అభివృద్ధిని గూర్చి సమీక్షించేందుకు ప్రభుత్వము యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

(యు-పి-ఎస్)

కృత్రిమ ఉపగ్రహాల నిర్మాణాలు స్వీకరించే యంత్రాలు

భారతదేశానికి అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్సు

బహుమతి

టోక్యో, ఏప్రిల్ 20

కృత్రిమ ఉపగ్రహాలు పంపే నిర్మాణాలు స్వీకరించగల గ్రాహకేంద్ర యంత్రాలను భారతదేశానికి సప్లయి చేయుటకు, జపానుకు చెందిన నిప్పన్ ఎలక్ట్రిక్ కంపెనీ, అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్సు యూనియన్‌తో ఒప్పందాన్ని చేసుకొన్నదని అధికారికంగా ప్రకటించబడింది.

ఈయంత్ర పరికరాలేంద్రం సాంకేతిక నిపుణులకు తర్ఫీదు నిచ్చుటకు ఉపకరిస్తుంది; దీనిని అహమదాబాదులో ఏర్పాటు చేస్తారు.

అక్యరాజ్య సమితి అభివృద్ధిపథకం క్రింద అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్సుసంస్థ భారతదేశానికి ఈ యూనిటును యిస్తున్నది.

కోహినూర్ వజ్రాన్ని ఇవ్వమనిఇండియా కోరదు

లోకసభలోవిద్యామంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

బిటిష్ రాణి కిరీటంలో భాగమై ఉన్నందునను కోహినూరువజ్రం ఒక కళాఖండం కానందువలన భారత ప్రభుత్వం దానిని ఇవ్వమని బిటిష్ ప్రభుత్వాన్ని కోరలేదని నేడు లోకసభలో విద్యామంత్రి ఎం. సి. చాగ్లా తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వదృక్పథంలో మార్పు ఉండలేదన్నారు.

కలకత్తాలో ప్రాథమిక ఉపాధ్యాయుల బైఠాయింపు సమ్మె

కలకత్తా, ఏప్రిల్ 20

పశ్చిమ బెంగాల్ ప్రాథమికోపాధ్యాయులు వెయ్యిమంది తమ వేతనాల పెంచుటకొరకు రాజ్‌భవన్ ముందు బైఠాయింపు సమ్మె ప్రారంభించి నేటికి రెండవరోజు ఈరోజులలో రెండువందల మంది ఉపాధ్యాయులు ఈసమ్మెలో చేరారు. ఈఉపాధ్యాయులలో 200 మంది మహిళలు కలరు.

పంజాబ్ గోధుమ మండలంలో ధాన్యం ధరలు పెరుగుగల

లుధియానా, ఏప్రిల్ 20

పంజాబ్ గోధుమ మండలాన్ని విస్తృతంచేసిన 24 గంటలలో నిత్యావసర ధాన్యాల ధరలు క్రమంగా పెరిగాయి నిన్న మొక్కజొన్నధర క్వింటల్ 42 రూపాయలుండెడు ఇప్పుడు రు.44 రూపాయలయినవి. గోధుమ క్వింటల్ ధర రు. 62 అయినది ఇదేరీతిగా పప్పు ధాన్యాల ధరలు రు. 67 రు. 92 అయినవి.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గంలో అధికసంఖ్యాకులఅభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఆత్యయికపరిస్థితిని తొలగించడం భారత రక్షణ నిబంధనల ఉపయోగంగూర్చి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గసమావేశంలో పలువురు వ్యతిరేకించారు. వీనిని ఎత్తివేయాలనికోరారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, హోంమంత్రి నందా వివరించినట్లు సంక్షిప్తంగా సమాధానమిస్తూ రెండు అంశాలను కార్యవర్గం దృష్టికి తెల్పారు. ఇంకా విదేశీ దురాక్రమణ ప్రమాదం తొలగిపోలేదనికారణంగా రక్షణ నిబంధనల పరిమితంగా ఉపయోగించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఈ నిబంధనలక్రింద అరెస్టు చేయబడిన వారిలో అధిక సంఖ్యాకుల వదలివేయడం జరిగినదని తెలిపారు

మనదేశ సరిహద్దులకుగల ప్రమాదాన్ని తక్కువగా అంచనావేయడం సరికాదని హోం మంత్రి నందా అన్నారు. భారత రక్షణ నిబంధనలు దురుపయోగం కాకుండా భారత ప్రభుత్వం ఖరదవహిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వాలకు వీటిని తగురీతిగా వాడాలని కోరినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఆత్యయిక పరిస్థితి భారత రక్షణ నిబంధనల గూర్చి శనివారం సమావేశంలో మళ్ళీ చర్చించగలదని తెలుస్తున్నది. కార్యవర్గం సంక్షిప్తంగా చర్చించినమీద పంజాబీ సుబాపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ధృవీకరించినది 1961 జనాభా లెక్కల ప్రాతిపదికగానే ఈ రాష్ట్రం విభజించబడాలని గూడా కార్యవర్గం కోరింది. పేటి చర్చలో మెజారిటీ సభ్యులు భారత రక్షణ నిబంధనలు తొలగించాలని కోరగా కొందరు మాత్రం పాకిస్తాన్ చైనాల చర్యలు దేశభద్రతకు ప్రమాదాన్ని సూచిస్తుండగా ఈ నిబంధనల ఎత్తివేయడం తగదన్నారు.

ఆత్యయిక స్థితిని చర్చించుటకు ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఆత్యయిక పరిస్థితిని ఎత్తివేయడం గూర్చి చర్చించుటకు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని వచ్చే శుక్రవారము కేంద్రహోంమంత్రి ఏర్పాటు చేస్తున్నాడు. నేటి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గసమావేశానంతరం ముఖ్యమంత్రులకు టెలిఫోన్‌లో ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిన విషయం తెలిపారు.

పాఠశాలలో విజ్ఞాన శాస్త్రాధ్యయనం

క్రొత్త పథకంపై

ఉపాధ్యాయుల సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

పాఠశాలలో విజ్ఞాన శాస్త్రాధ్యయనం మెరుగుపరచేందుకు విద్యా విషయిక పరిశోధన శిక్షణ వ్యవహారాల జాతీయ మండలి రూపొందించిన పథకాన్ని పరిశీలించి, ఇందుకు సంబంధించిన వివిధ విషయాలపై చర్చలుజరిపే నిమిత్తం విశ్వవిద్యాలయాలు, కళాశాలలలో విజ్ఞానశాస్త్రం, గణితం బోధించే ఉపాధ్యాయుల సమావేశం ఒకటి రేపు ఇక్కడ ప్రారంభం అవుతుంది. మూడురోజులపాటు జరిగే ఈ సమావేశాన్ని విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం అధ్యక్షులు డా॥ డి. ఎస్. కొఠారి ప్రారంభిస్తారు. సుమారు 25 మంది ఉపాధ్యాయులు ఈ సమావేశానికి హాజరవుతారు.

విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాలోపాధ్యాయులు, ఇతర విద్యా సంస్థల సహకారంతో ఈ పథకం క్రమంగా అమలుపరచాలని ఈ సంఘం ఉద్దేశిస్తున్నది.

రూపాయి విలువ తగ్గింపు గూర్చి చర్చించ రాలేదు

వాషింగ్‌టన్‌లో

అశోక్ మెహతా స్పష్టీకరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 20

భారత రూపాయి విలువ గూర్చి తాము ప్రపంచబ్యాంకు లేక యు.ఎస్. అధికారులతో చర్చించలేదని భారత ప్లానింగ్ మంత్రి అశోక మెహతా ఇచ్చట స్పష్టంచేశారు.

వీరు రెండువారాలపాటు ఇచ్చట ఉండి ప్రపంచబ్యాంకు అధికారులతో భారత బాహ్య పంచవర్ష ప్రణాళికకు పంపిన విదేశీమారక రిజర్వ్‌ల్ని గూర్చి చర్చలు జరుపుతారు. ప్రతిపాదిత నిధులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా 10వేల మైళ్ళ దూరంనుండి తాము రూపాయివిలువ గూర్చి చర్చించుటకు రాలేదని ఆ వ్యవహారాన్ని గూర్చి ఆలోచించి నిర్ణయించుకోవలసినది భారత ప్రభుత్వమే అన్నారు.

అత్యవసర పరిస్థితిని త్వరలోనే తొలగిస్తామనిశ్రీనందాహామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ప్రభుత్వం త్వరలోనే దేశంలోని ఆత్యయిక పరిస్థితిని తొలగించే ప్రయత్నం చేయగలదని నేడు లోకసభలో హోంమంత్రి శ్రీ జి. యల్. నందా మళ్ళీ హామీ ఇచ్చారు.

దేశరక్షణ నిబంధనల చట్టం క్రింద ప్రభుత్వం తమ పార్టీస్వప్రయోజనాల కోసం ప్రతిపక్ష పార్టీల వ్యక్తులను అరెస్టు చేస్తున్నదని, ఈచట్టం ఇక అవసరంలేదని సామ్యవాద నేత మధు లిమాయే పదేపదే ప్రభుత్వం పరకు చేయడంలేదని ప్రతిపక్షాలనుండి అనేకమంది విమర్శించారు.

శ్రీ యుతులు హెచ్. యన్. ముఖర్జీ, డా॥ రామ్ మనోహర్ లోహియా, యస్. యమ్, తెలర్జీ, హోమీ దాజీ తదితరులు ఆత్యవసర పరిస్థితి తొలగించ వలసిందని కోరారు.

హోంమంత్రి శ్రీ నందా జవాబిస్తూ న్యాయ వేత్తలు ఒకే కోణంనుండి చట్టాన్ని తొలగించాలని వాదిస్తున్నారని, విదేశీ దురాక్రమణ భయం వున్నప్పుడు దేశాంతర్గత పరిస్థితుల ప్రాముఖ్యత పెరుగుతుందని, ఈస్థితిలో ఆత్యయిక చట్టాన్ని తొలిగించే ప్రయత్నం ప్రభుత్వం చేయగలదని చెప్పారు.

అంతకుపూర్వం హోంశాఖ స్టేటు మంత్రి శ్రీ కె. యల్. హోతీ లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ జాతీయ రక్షణ ఆవసరాల దృష్ట్యా ఆత్యవసర పరిస్థితిని తొలగించే అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందని చెప్పారు.

విజ్ఞాతవాసంలో మిజో నాయకుడు

లోకసభలో డిప్యూటీ హోంమంత్రి ధృవీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

మిజో తిరుగుబాటుదారులను అణచే కార్యక్రమం కొనసాగుతున్నదనీ, సివిల్ పరిపాలన తిరిగి ఏర్పాటు చేస్తున్నామనీ డిప్యూటీ హోంమంత్రి పాయలకు తగిన రక్షణ కల్పించబడుతున్నదన్నారు. దేశభద్రతల సమస్యలను ప్రభుత్వం స్వీకరిస్తున్నది.

మిజో నేషనల్ ఫ్రంట్ అధ్యక్షులు లాల్ దంగా కమిషనరుగా పనిచేయడం జరుగుతున్నదన్న వార్తను మంత్రి ధృవపరచారు.

తుక్కుకాటుకు చెప్పుదెబ్బ

నాగ విద్రోహులపట్ల సరైన విధానమే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

అజ్ఞాత నాగ విద్రోహులతో జరిగిన ద్విపక్షీయ సమావేశంగూడా విఫలమవటంతో, ఇక ప్రభుత్వం శాంతిసాధనకు సహనాన్ని కట్టిపెట్టి, దండచేతికి దిగటం కర్తవ్యమంటూ రాజధానిలోని రాజకీయ వర్గాలన్నీ ఒకే అభిప్రాయాన్ని వెల్లడించాయి.

రెవరెండ్ మైకేల్ స్కాట్ కుటిలత్వాన్ని, కుతంత్రాన్ని పార్లమెంట్ సభ్యుల్లో ప్రతిఒక్కరూ విమర్శిస్తూ, ఆయన్ను వెంటనే దేశంనుంచి బహిష్కరించాలని రాజకీయ వర్గాలన్నీ ఆందోళన ప్రారంభించాయి.

పాకిస్తాన్ మిత్రులకిస్తున్న సద్దతును గూర్చి, మీతో నిర్బంధ విరామాలనుంచి పారిపోయివచ్చిన అధికారులవలన విన్న రాజకీయ నాయకులు భారత ప్రభుత్వం వెంటనే కఠినమైన చర్యకు పూనుకోవాలని, నాగ విద్రోహుల ఘాతక కృత్యాలను అరికట్టటంతోనే గాక, విద్రోహులను శాశ్వతంగా నిర్మూలించాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

అసలు మూడున్నర లక్షల మంది ప్రజలతో చేరాలి అతిలోక ప్రాంతమైన తూర్పు సరిహద్దుల్లో నాగ రాష్ట్రాన్ని ఏర్పరచటం, మొదటి తప్పిదం. దాన్ని ఏర్పరచిన తర్వాత ప్రభుత్వానికి పరిఘటించి, హత్యలకు హింసాకాండలకు పాల్పడే విద్రోహుల్తో సంప్రదింపులకు, సమావేశాలకు మార్గమివ్వటం రెండవతప్పిదం.

క్రీస్తుమత ధర్మ బోధకులు, లండన్ పత్రికలు ఏమని విమర్శించినా, ఇక తెక్కుచేయగూడదని ఐక్యరాజ్యసమితి మైకేల్ స్కాట్ ప్రకటన పేరుతో ప్రపంచంలో భారతదేశాన్ని గూర్చి దుష్ప్రచారానికి పిలుపునిచ్చినదని, ఎవరి అభిప్రాయాన్ని సరకుచేయక స్కాట్‌ను దేశంనుంచి వెంటనే బహిష్కరించాలని రాజకీయ వర్గాలన్నీ ఆందోళన ప్రారంభించాయి.

యేక్ అబ్దుల్లాలో మార్పు రాలేదు

లోకసభలో హోంమంత్రి నందా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

తమకు అందిన సమాచారాన్నిబట్టి షేక్ అబ్దుల్లాలో మార్పువచ్చినట్లు కన్పడటంలేదని లోకసభలో హోంమంత్రి నందా ప్రకటించారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ అబ్దుల్లాను విడుదలచేసే విషయాన్ని మంత్రివర్గం చర్చించలేదని హోంమంత్రి చెప్పారు.

కాశ్మీరు సమస్యా పరిష్కారం చేసుకొనే ప్రయత్నంలో అబ్దుల్లా విడుదలను గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్ ముఖర్జీ అడిగారు. ఆ విధంగా ప్రభుత్వం ఆలోచించటంలేదని మంత్రి చెప్పారు.

కాశ్మీర్ అంతరంగిక వ్యవహారాలను అబ్దుల్లాతో చర్చించి ఒడంబడిక చేసుకొనే ఆలోచనేదని సరైన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నందా చెప్పారు.

అబ్దుల్లా అనుచర వర్గాలలో నిస్పృహత వచ్చిందనీ, వారి శాఖాలలో వచ్చిన మార్పు మాత్రం తనకు తెలియదనీ మంత్రి చెప్పారు.

భారతీయ జనసంఘ అధ్యక్షుడు అటల్ బిహారీ వాజపాయ్ ప్రకటించారు. ఈవిద్రోహుల ఘాతుక చర్యలకు మైకేల్ స్కాట్ ఇతర క్రిస్టియన్ మిషనరీల అసమైన హస్తాలున్నాయనీ, నాగాలాండ్‌ను క్రీస్తుమతైక సమాంతర వాదిగా ప్రత్యేక స్వతంత్ర రాష్ట్రంగా రూపొందించాలని వారి ఆశయమనీ, లండన్, పాకిస్తాన్, ఢిల్లీలోని క్రిస్తుమత సంస్థలనుంచి వారికి ఆయుధాలు సరఫరా జరుగుతున్నవనీ, ఇతరత్రా భారత ప్రభుత్వం సంప్రదింపులు సమావేశాలకు స్వస్థిచెప్పి, విద్రోహులను అణచివేయటానికి పూనుకోవాలనీ, నాగా ! పొంతనలోని క్రిస్టియనేతర నాగులతో నాగ విద్రోహులను, వారి విదేశీ గురువులను రూపుమాపటం సాధ్యమని ఆయన అన్నారు.

(యు. పి. యస్.)

పశ్చిమ బెంగాల్‌లో బంద్ ఆందోళన

కాంగ్రెసువాదులు నందాను సంప్రదిస్తున్నట్లు తెలిపిరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

పశ్చిమ బెంగాల్‌లో బంద్ లను శాశ్వతంగా బంద్ చేయటానికిగాను, పశ్చిమ బెంగాల్‌కుచెందిన వివిధరాజకీయ వర్గాల నాయకులు, కాంగ్రెసు (పార్లమెంట్) సభ్యులు, హోంశాఖా మంత్రి శ్రీ జి. యల్. నందాతోనూ తదితర కేంద్ర మంత్రులతోనూ, సంప్రదింపులు జరుపుతున్నారు.

కలకత్తాలోని యునైటెడ్ లెఫ్టిస్టు ఫ్రంట్ వారి భవిష్యత్ కార్యక్రమాన్ని గూర్చి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి సేన్, శ్రీమతి ఇందిరాగాంధీకి తెలియపరచినట్లు తెలుస్తున్నది. జూన్ మాసంలో యునైటెడ్ లెఫ్టిస్టు ఫ్రంట్ వారు భారీ ఎత్తున ఉద్యమానికి పథకాన్ని తయారుచేయటానికి సన్నాహాలు చేస్తున్నట్లు, ఇందు మిత్రం గ్రామీణ ప్రాంతాలలో తమ కార్యక్రమాన్ని నెలకొల్పనున్నట్లు రూఢిగా తెలుస్తున్నది. ఇతే రాష్ట్రీయసంగ్రామసమితి వారు ఈఉద్యమం నుండి వైదొలగవచ్చని రాజధానిలోని పశ్చిమ బెంగాల్ వర్గాలవారు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

(యు.పి.యస్.)

గ్రీష్మంలో ముస్సోరి

లక్నో, ఏప్రిల్ 20

1966 మార్చి అంతానికి 2,84,818 మంది యాత్రికులు ముస్సోరిని సందర్శించినట్లు వారినుండి పురపాలక సంఘానికి టోల్ పన్ను 5,22,758 రూపాయలు లభించినట్లు ముస్సోరి మున్సిపల్ బోర్డు చైర్మన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పి. యస్. పరమార్ తెలుపుతున్నారు. ఈ సంవత్సరము 61,780 రూపాయలు అదనంగా లభించగలదని కూడా ఆయన తెలిపారు.

గ్రీష్మా గమనంతో ముస్సోరిలో యాత్రికుల సందడి హెచ్చయింది. దేశం నలుమూలలనుంచీ, విదేశాల నుంచి నిత్యం వేలాదిగా యాత్రికులు వస్తుంటారు.

(యు పి.యస్.)

తెనాలిలో రైస్‌మిల్లర్ అరెస్టు

తెనాలి, ఏప్రిల్ 20

నిషాధాన్యం లెవీమరియు ధాన్య నిల్వపరిమితి చట్టాలను ఉల్లంఘించినందుకు బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ ధరకు అమ్మినందుకుగాను ఇక్కడి ప్రఖ్యాత రైస్‌మిల్లర్ ఒకరు భారతరక్షణ నిబంధనలక్రింద గత ఆదివారం అరెస్టు చేయబడినాడు.

కలకత్తాలో రెండువేల మిజో తాండీకులు

ఇంఫాల్, ఏప్రిల్ 20

మణిపూరు సరిహద్దులోగల ఐజ్వాల్‌లోని ఎగువ చిండ్విన్ జిల్లాలోని చిన్న పట్టణం టాములో దాదాపు రెండువేల మిజో శాంతిశిక్షకులున్నారు. ఈరాష్ట్రప్రభుత్వం ఈశాంతిశిక్షకులను మణిపూర్ ప్రభుత్వానికి స్వాధీనం చేయదలుస్తున్నది. మణిపూరు ప్రభుత్వం ఇంకా ఈవిషయమై ఒకనిర్ణయానికిరాలేదు.

అత్యవసర పరిస్థితిని త్వరలోనే తొలగిస్తామనిశ్రీనందాహామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ప్రభుత్వం త్వరలోనే దేశంలోని ఆత్యయిక పరిస్థితిని తొలగించే ప్రయత్నం చేయగలదని నేడు లోకసభలో హోంమంత్రి శ్రీ జి. యల్. నందా మళ్ళీ హామీ ఇచ్చారు.

దేశరక్షణ నిబంధనల చట్టం క్రింద ప్రభుత్వం తమ పార్టీస్వప్రయోజనాల కోసం ప్రతిపక్ష పార్టీల వ్యక్తులను అరెస్టు చేస్తున్నదని, ఈచట్టం ఇక అవసరంలేదని సామ్యవాద నేత మధు లిమాయే పదేపదే ప్రభుత్వం పరకు చేయడంలేదని ప్రతిపక్షాలనుండి అనేకమంది విమర్శించారు.

శ్రీ యుతులు హెచ్. యన్. ముఖర్జీ, డా॥ రామ్ మనోహర్ లోహియా, యస్. యమ్, తెలర్జీ, హోమీ దాజీ తదితరులు ఆత్యవసర పరిస్థితి తొలగించ వలసిందని కోరారు.

హోంమంత్రి శ్రీ నందా జవాబిస్తూ న్యాయ వేత్తలు ఒకే కోణంనుండి చట్టాన్ని తొలగించాలని వాదిస్తున్నారని, విదేశీ దురాక్రమణ భయం వున్నప్పుడు దేశాంతర్గత పరిస్థితుల ప్రాముఖ్యత పెరుగుతుందని, ఈస్థితిలో ఆత్యయిక చట్టాన్ని తొలిగించే ప్రయత్నం ప్రభుత్వం చేయగలదని చెప్పారు.

అంతకుపూర్వం హోంశాఖ స్టేటు మంత్రి శ్రీ కె. యల్. హోతీ లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ జాతీయ రక్షణ ఆవసరాల దృష్ట్యా ఆత్యవసర పరిస్థితిని తొలగించే అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందని చెప్పారు.

సుప్రీంకోర్టు జడ్జి

పెనుమత్స సత్యనారాయణ రాజు మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

సుప్రీంకోర్టు జడ్జి పెనుమత్స సత్యనారాయణ రాజు నేటిసాయంత్రము సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో దివంగతులైనారు. వీరి వయస్సు 57 సంవత్సరాలు.

పదిహేను రోజుల క్రితం శ్రీ సత్యనారాయణరాజు ఈ ఆస్పత్రిలో చేర్పబడ్డారు మెదడులో రక్తస్రావం వలన మృతిచెందారు. రేపుఉదయం ఎనిమిదిగంటలకు విమానంలో వీరి భౌతికకళేబరం హైదరాబాదుకు తీసుకొనివెళ్ళుతారు. శ్రీ రాజు మృతివార్తా విన గానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎ.కె. సర్కార్ ఇతర సుప్రీంకోర్టు జడ్జీలతో ఆస్పత్రికి వెళ్ళి చూచారు

హైదరాబాదుకు శ్రీ సత్యనారాయణరాజు శాశ్వత నివాసం ఉదయం 9-30 గంటలకు చేరుతుంది. రేపుఅంత్యక్రియలు జరుగుతాయి శ్రీరాజు ఉమ్మడిఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తిగా పనిచేశారు, సంవత్సరం క్రితమే సుప్రీంకోర్టు జడ్జిగా నియుక్తులైనారు. 1948లో శ్రీరాజు ఆస్థానం చారు. [illegible] జిల్లాలో ఒక అగ్రగామి వీరి స్వగ్రామం.

రాష్ట్రపతి సంతాప సందేశం

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జస్టిస్ సత్యనారాయణరాజు మృతిపై తమ సంతాపాన్ని వ్యక్తంచేశారు శ్రీ రాజు మధ్యప్రదేశ్ న్యాయమూర్తి గా పనిచేశారు. [illegible] తమ సానుభూతి [illegible] తెలిపారు

శ్రీ రాజు మృతిపై [illegible] సుప్రీంకోర్టు రేపు మూసి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్

ముఖ్యమంత్రి సంతాప ప్రకటన

శ్రీ సత్యనారాయణరాజు మృతి వార్త తమను చాలా బాధకు గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలిపారు. కొన్నాళ్ళక్రితమే తాము ఢిల్లీలో వారితో [illegible] చూశామన్నారు. తమసానుభూతి [illegible] వారి కుటుంబానికి తెలిపారు

శ్రీ రాజు మృతిపై [illegible] సుప్రీంకోర్టు రేపు మూసి ఉంటుంది.

ప్రభావతి ఇంక్

ప్రభావతి ఇంక్ వాడండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టి కారణము వల్ల నైనా స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సం॥ల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించి క్షేమ యౌవనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును.

సంప్రదించు వేళలు:
ఉ॥ 9-00 నుండి రా॥ 9-00.

మేనేజర్
కుర్జీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
మొఘలాంజాహీరోడ్,
మోజంజాహీమార్కెట్ వద్ద,
హైదరాబాద్.

నేడే చూడండి

కీలుగుర్రపుపాటల
పల్లాటి యుద్ధము

అమర్ టాకీస్
చిలకలగూడా
ఆటలు: 6 00 9-30
-ఉపాధి రిలీజ్

4 వ సంయుక్త వారం

శ్రవణపేయమైన పాటలు కన్నుల పండువైన నృత్యాలు కడుపు బ్రహ్మ నవ్వుచే హాస్యంగల చిత్రం.

వినస్ పిక్చర్స్: (మద్రాసు)

సూరజ్

(టెక్నికలర్)

తా॥ వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్ జేవిడ్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం:
టి. ప్రకాశరావు

సంగీతం:
శంకర్ - జైకిషన్

జమ్‌ఖుద్ మహాల్
(పర్‌కండిషన్డు) హైదరాబాద్

మినర్వా
నిజాంబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

మిత్రవ్వాలో ఆలస్యమేలో అడ్వాన్సుగా టికెట్లు రిజర్వుచేసుకోండి

మరియు అశోక్ నిజామాబాద్ విజయ హన్మకొండ

తరువాయి చూడుడి:
రీగల్ - లాహూర్
అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

జాతీయ పరాభవ దినం
వైశాఖ శుద్ధ పాడ్యమి
రా 2-43 అశ్విని ప 2-20
ఉప 10-4 మొ: 11 48 వరకు
పునఃరాప 12-23 మొ: 2-4 వరకు
(శాలివాహనశకము: 1-2-1888)
21-4-1966 గురువారము

గలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

21 ఏప్రిల్ 1966 గురువారం

తాష్కెంట్ ఒప్పందానికి విఘాతము

—(o)—

రెండు రోజుల క్రిందట భోపాల్‌లో జరిగిన ఒక బహిరంగసభలో సంగీంచుచు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పాకిస్తాన్ కోసం సాగించుచున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని గురించి ప్రస్తావించినారు. పాకిస్తాన్ జరుపుచున్న కలుషిత ప్రచారములో భారతదేశము పాల్గొనదలచలేదని, అయితే గౌరవప్రదమైన పద్ధతిలో భారతదేశము సత్యాన్ని చాటిచెప్పగలదని, పాకిస్తాన్ విద్వేష ప్రచారములోని అసంగతాలను యెత్తిచూపగలదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి భోపాల్ బహిరంగ సభలో ప్రకటించినారు. పాకిస్తాన్ తిరిగి భారత వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించినదన్నచో తాష్కెంట్ ఒప్పందానికి అదివిఘాతము కల్పించుచున్నదన్నమాట. పాకిస్తాన్ పాలకవర్గము, పత్రికలు, రేడియో తిరిగి యథాప్రకారము భారతదేశానికి వ్యతిరేకముగా విద్వేషపూరితమైన ప్రచారాన్ని ఉద్ధృతము చేయుచున్నవి. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి భోపాల్‌లో ప్రకటించినట్లు యీ దుష్ప్రచారానికి మనము మనకు తోచిన పద్ధతులలోనే గట్టి సమాధానము నీయక తప్పదు

నిజానికి పాకిస్తాన్ పాలకులు యిటివలి దుష్ప్రచారానికి తగిన సమాధానము భోపాల్ బహిరంగ సభలోనే శ్రీమతి ఇందిరా గాంధి నుండి లభించినది. రెండు దేశాల మధ్య యుద్ధము యిరుపక్షాలకు గూడ ఆత్మహత్యా సదృశము గనుక భారతదేశము పాకిస్తాన్ తో శాంతియుతముగా జీవించవలెననుకొనుచున్నదని, తాష్కెంట్ ఒప్పందాన్ని అన్ని సమయాలలోను అమలు పరచడమే భారతదేశపు అభిమతమని, కాని పోరాటము అనివార్యమయినచో భారతదేశము తప్పనిసరిగా యుద్ధము చేయగలదని, విజయవంతముగా పోరాడగలదని భోపాల్ బహిరంగ సభలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించినారు. శ్రీమతి ఇందిరా గాంధి కావించిన యీ స్పష్టమైన ఉద్ఘాటన యిప్పటికైనను పాకిస్తాన్ పాలకులకు జ్ఞానోదయము కలిగించవలసియుండును. గడచిన సెప్టెంబరు నెలలోవలెనే అవసరమయినచో భారతదేశము యెంతటి సాహసానికైనను సమకట్టగలదు, ఈ విషయాన్ని పాకిస్తాన్ పాలకులు, వారి మిత్రులు గమనించక తప్పదు.

తాష్కెంట్ ఒప్పందాన్ని యెన్ని విధాల భగ్నము చేయవలెనో అన్ని విధాల భగ్నము చేయడానికి పాకిస్తాన్ పాలకులు ప్రయత్నించుచున్నారు; దైవాతో కలిసి యిందుకొరకు కుట్రలు పన్నుచున్నారు. తాష్కెంట్ ఒప్పందము ప్రకారము, భారతదేశము—పాకిస్తాన్ తమ మధ్యనున్న సమస్యలను పరస్పర సంప్రదింపులద్వారా శాంతియుతముగా పరిష్కరించుకొనవలసియుండును, యిందులో మధ్యవర్తిత్వానికి, మూడో పక్షపు జోక్యానికి అస్కారము లేదు. కాని యీ ఒప్పందానికి విరుద్ధముగా తిరిగి కాశ్మీరు సమస్యను భద్రతా మండలికి తీసుకపోవడానికి పాకిస్తాన్ ప్రయత్నించుచున్నది. లోకసభలో మాట్లాడుచు మన విదేశాంగ మంత్రి సర్దార్ సరణ్‌సింగ్ వివరించినట్లు ఒకవేళ పాకిస్తాన్ గనుక తిరిగి భద్రతా మండలిలో కాశ్మీరు సమస్యను లేవనెత్తినచో అది తాష్కెంట్ ఒప్పందాన్ని ఉద్దేశ్య పూర్వకముగా భంగము చేసినట్లు కాగలదు. పాకిస్తాన్ యిందుకు కుట్రలు పన్నుచున్నదను విషయాన్ని విస్మరించకుండా మనము అన్నివిధాలా అప్రమత్తులమై ఉండవలసియున్నది.

---

19 మంది వైమానికదళ ఉద్యోగులకు పతకాల బహూకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ధైర్య సాహసాలు, విద్యుక్త ధర్మ నిర్వహణలో సేవా నిరతి ప్రదర్శించిన 19 మంది వైమానికదళ ఉద్యోగులకు ఈనెల 21 వ తేదీన రాష్ట్రపతి భవనంలో జరిగే ప్రధానోత్సవములో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పతకాలను బహూకరిస్తారు.

సింగ్ కమాండర్ కె ఎం. వాధ్‌కు మహావీర చక్రం లభించింది. రెండు సార్లు మహావీర చక్రం సంపాదించిన ఘనత ఈయనకొక్కరికే దక్కింది. మరో 15 మంది వైమానికదళ ఉద్యోగులు వీర చక్రాలు లభించాయి. ముగ్గురు ఉద్యోగులకు విశిష్ట సేవాపతకాలు లభించాయి.

రు. 178 కోట్ల రహస్య ఆదాయం

ప్రభుత్వదృష్టికి తేవడములో సాఫల్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

పోయాలు, స్వాధీనపరచు కొనడాలు వల్ల ఉనఏడవత్సరం మార్చి ఆఖరువరకు రు- 228 కోట్లమేరకు రహస్య ఆదాయాలను వెలికితీయడమైంది.

స్వచ్ఛంద పథకం క్రింద వెల్లడిచేయబడిన రు- 25కోట్లు కలుపుకొని ఇంతవరకు లెక్కకు రాకుండా పోవకొనబడిన ఆదాయం రు. 178 కోట్లు ప్రభుత్వదృష్టికి వచ్చింది.

×—

బియ్యంధర తగురీతిగా పెంచాలని శ్రీరోశయ్య విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 20

ఆహార కార్పొరేషన్ వివిధజిల్లాల్లో బియ్యం సేకరణను విభిన్న పద్ధతులలో కొనసాగిస్తున్నదని తద్వారా మిల్లర్లు అవేక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె రోశయ్య వేడు ప్రకటించారు.

పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల్లోని రైస్ మిల్లులలో ప్రస్తుతం ఒక లక్షటన్నుల బియ్యం పూర్తి కావడివుంది. గుంటూరులో బియ్యంనిల్వలు లేనిపోట ఆహార కార్పొరేషన్‌కు బియ్యాన్ని సరఫరా చేయవలసిందని జిల్లా అధికారులు పొత్తిడి చేస్తున్నారు. ఈ పద్ధతి లెవీ విధానాన్ని సక్రమంగా కొనసాగించడం అరికించుకోవడని ఆయన విర్రి చారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో వున్న నిల్వలను కార్పొరేషన్ ఇంతవరకు తీసుకోలేదు అక్కడి రైసుమిల్లర్లు రెండోపంటను కొనలేని స్థితిలో వున్నారని శ్రీ రోశయ్య వెల్లడించారు.

అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసినా ఇంతవరకు వారు పట్టించుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వము వద్ద కొనగోలుపై రూపాయికి 8 పైసల నుండి 5 పైసల వన్ను పెంచిందని ఆయన విమర్శించారు.

బియ్యం ధరను కూడా తగు రీతిగా పెంచని పక్షంలో గుంటూరు రైస్ మిల్లర్లు తమ వద్దవున్న బియ్యము నిల్వలు కార్పొరేషన్‌కు ఇవ్వలేరని, శ్రీ రోశయ్య ప్రకటించారు.

తాష్కెంట్ ఒప్పందంవల్ల సమితి తీర్మానం రద్దు కాలేదు

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో వివరణ

కరాచీ, ఏప్రిల్ 20

భద్రతా సమితి ఆమోదించిన సెప్టెంబరు 20 వ తీర్మానానికి భారతదేశం కూడా బాధ్యురాలే గనుక, దానికి ఆదేశం కట్టుబడి వుండాలని. దానిని ఆమోదించుటకు మరతులు పెట్టే అధికారంలేదని, అందులో కొంత భాగాన్నే ఆమోదిస్తానని చెప్పరాదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో అన్నారు.

ఈ మధ్య భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ భుట్టో ఈ విషయం చెప్పారు

తాష్కెంట్ ప్రకటనవల్ల భద్రతా సమితి తీర్మానం రద్దయినట్లేనని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పటం సరికాదన్నారు. ఉభయ పక్షాలకూ జరిగే ఒడంబడికలకు అదిమకుటాయమానం అన్నారు. భుట్టో భద్రతా సమితి తీర్మానమూ, తాష్కెంట్ ఒప్పందము పరస్పర విరుద్ధము కాదన్నారు.

పాకిస్తాన్ తో శాంతియుతంగా భారతదేశం మన గోరుతున్నదన్న భారత ప్రధాని ప్రకటనకు భుట్టో హర్షించారు. మూల సమస్య కాశ్మీరు కనుక, దానిని రెండు పక్షాలూ కలసి పరిష్కరించుకోవాలన్నారు.

ఇస్లామ్ రాజ్యాల సమావేశాన్ని జరుపాలన్న సౌదీ అరేబియా రాజు మాచనను సూత్రప్రాయంగా అంగీకరించామని భుట్టో చెప్పారు.

.....

కీన్యాలో 30 మంది పార్లమెంటు సభ్యుల రాజీనామా

ప్రతిపక్షంగా వ్యవహరించుటకు నిర్ణయం

నైరోబి, ఏప్రిల్ 20

అధికార పార్టీ అయిన కామా పార్టీనుండి 30 మంది పార్లమెంటు సభ్యులయిన అతివాదులు వీడిపోయారు వీరంతా ప్రతిపక్షంగా పని చేయదలిచినట్లు కూడా ప్రకటించారు.

ప్రజల అభిప్రాయానుసారం ప్రభుత్వం పనిచేయటంలేదు. కనుక కామా విడిపోయామని వీరు ప్రకటించారు.

నిన్నటివరకూ కీన్యా ఉపాధ్యక్షులుగా పనిచేసిన ఒగినగా ఒడింగా మాతన ప్రతిపక్షానికి నాయకత్వం వహిస్తున్నారు.

వీరు రాజీనామాచేసిన వెంటనే కామా పార్టీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో, వీరంతా ఇబ్బందులను కలుగచేసేవారనీ, కీన్యా ప్రజలు వీరి విధానాలను అంగీకరించవద్దనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాజీనామా చేసినవారు కమ్యూనిజాన్ని విమర్శించినపుడల్లా దిగ్భ్రాంతి చెందుతున్నారనీ, పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదమే ప్రమాదకరమైనదని నమ్ముతున్నారని వివరిస్తూ, అధికార పార్టీ రెండు రాజకీయ విధానాలను ఖండించుతున్నదన్నారు,

....—

మహాదేవపుర సమితి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

హైదరాబాదు, ఏప్రిల్ 20

రాష్ట్రోపాధ్యాయ సంఘము మహాదేవపుర సమితి శాఖ యెన్నికలు ఇటీవల జరుగగా ప్రాథమిక పాఠశాలలో జరిగిన వివిధ జిల్లా పరిషదున్నత పాఠశాల మహాదేవపురము సహోపాధ్యాయులు శ్రీ సి జనార్దన్ రెడ్డి గారు ఎన్నికల సమావేశమునకధ్యక్షత వహించారు శ్రీ సీతారాం కాటేగారి "వందేమాతరం" రాష్ట్రగీతాలాపనతో కార్యక్రమమారంభమైంది

కార్యదర్శి శ్రీ డి సాంబమూర్తి గారు సంస్థ నివేదికను సమర్పించారు. సమితి శాఖాధ్యక్షులు శ్రీ ఎం. వామనరెడ్డిగారు తమ హయాము నాటి కార్యకలాపములను వివరించారు.

తరువాత నూతన కార్యవర్గమేర్పరచుటకై ఎన్నికలు జరిగినవి. ఈ క్రింద నుదహరింపబడినవారు ఆయా పదవులకై పోటీగా నామినేషన్లు దాఖలు చేసినారు. ఎన్నికలు జరుగుతుండగా ఆయా పదవులకై ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినారు.

అధ్యక్షులు: శ్రీ ఎమ్ వామనరెడ్డి
ఉపాధ్యక్షులు: శ్రీ టి. ముకుందస్వామి
కార్యదర్శి: శ్రీ డి. పాండురంగారావు
సహకార కార్యదర్శి: శ్రీ ఎమ్ రంగారెడ్డి. ఆర్థిక కార్యదర్శి: శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, శ్రీ ఎమ్ వామనరెడ్డి ప్రసంగిస్తూ న్యాయ సమ్మతమైన కోర్కెలను సాధించుకొను నిమిత్తము శాంతియుతమైన, చట్టబద్ధమైన ఎట్టి ఉద్యమమును చేపట్టిననుతన్నిచాదవారు. జాతి నిర్మాతలు, విజ్ఞాయితీపరులు, విధి నిర్వహణములో చేలాటి లోపము రానివ్వని ఉపాధ్యాయులవంటి వారికి జాలినంత వేతనములు లభించకపోవుట దురదృష్టకరమైన విషయమన్నారు.

శ్రీ డి సాంబమూర్తిగారు వందన సమర్పణ చేశారు.

ఇండియా ఆఫీసు లైబ్రరీ కోసం ట్రిబ్యునల్ నియామకం

తొందరలోనే జరగగలదని

శ్రీ చాగ్లా వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

లండన్‌లోని ఇండియా ఆఫీసు లైబ్రరీ యాజమాన్యం గురించి ఒక ట్రిబ్యునల్‌ను నియమించే అంశము పట్ల భారతప్రభుత్వ నిర్ణయాన్ని త్వరలోనే ప్రకటించగలమని నేడు లోకసభలో శ్రీ యమ్ సి చాగ్లా ఆశాభావం వ్యక్తంచేశారు.

శ్రీ చాగ్లా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ట్రిబ్యునల్ నియామకములో అన్ని సరించవలసిన చట్టంపై ప్రస్తుతం న్యాయపరమైన సలహా తీసుకుంటున్నామని, త్వరలోనే ప్రకటించగలమని చెప్పారు.

ఈ విషయంలో బిటిషు వైఖరివల్ల జాప్యము జరుగుతుందనే ఆరోపణను ఆయన ఖండించారు

రైల్వేఆస్తి అపహరణ నేరానికి జైలుశిక్ష

హైదరాబాదు ఏప్రిల్ 20

రయిల్వే ప్రత్యేక మేజిస్ట్రేటు శ్రీ టి- భాస్కరరావు రయిల్వే పరికరాలు అపహరించిన నేరానికి సుర్లేష్ అనే వ్యక్తికి ఒకసంవత్సరం కఠినశిక్ష విధించారు.

గౌరవనీయ మేజిస్ట్రేటు 12 మంది టాక్సీటులేని ప్రయాణికులకు 20 రోజుల చొప్పున జరిమానాశిక్ష విధించారు.

....

స్నేహ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం

ఒక భారతీయ విద్యార్థి అనుభవాలు

మాస్కో, ఏప్రిల్ 20

మాస్కోలోని లుముంబా స్నేహ విశ్వవిద్యాలయములో నేను రెండవ సంవత్సర విద్యార్థిని. మా విశ్వవిద్యాలయంలో 80కిపైగా దేశాల నుంచి వచ్చిన యువతీయువకులు చదువుతున్నారు. ఇంజనీరింగు, చరిత్ర మొదలయిన వివిధ విషయాలపై వారు స్పెషలైజు చేస్తున్నారు. మాకు అత్యున్నత యోగ్యతలుగల ఉపాధ్యాయులూ, ఆచార్యులూ వున్నారు. ఆధునిక పరికరాలతో అమర్చబడిన లేబరేటరీలున్నాయి.

సోవియట్ దేశము త్వరితగతిని పురోగమిస్తోంది. అందుచేత ఆ విశ్వవిద్యాలయంలో చదువులో గలిగినందుకు మేము ఎంతో గర్విస్తున్నాము.

నేను 1964 సెప్టెంబరు 16వ తేదీన మాస్కోనగరం చేరాను. ఆరునెలలు రష్యన్ భాషను నేర్చుకొన్నాను. ఈ ఆరునెలలలోనూ ఆ భాషలోని మూల సూత్రాలు నాకు బాగా అవగాహన అయ్యేటట్లు మా ఉపాధ్యాయులు కష్టపడ్డారు.

నేను ఇంజనీరింగులో లోహాలతు సంబంధించిన సాంకేతికవిద్యను అభ్యసిస్తున్నాను. అక్కడ విద్యాబోధనా పద్ధతి ప్రశస్తమైనది. మా సీనియర్ ఉపాధ్యాయుడయిన గ్రిగొరివిచ్. ఎంతో సమర్థులు ఎంతో అనుభవము గలవారు విషయాలను ఎంతో బాగా బోధిస్తారు మొట్టమొదటి పాఠము రోజు నాకు లోహసాంకేతిక విద్య చాలా కష్టమైనదిగా తోచింది. కాని తర్వాత నాకు దానికి సంబంధించిన ఫిజ్జుమాపబడింది. ఆ తర్వాత ప్రతి పాఠానికీ అదేపద్ధతి అవలంబించబడింది అధ్యాపకుల సహాయముతో ఆయన అనువాదానికి సంబంధించిన సిద్ధాంతాలు ముఖ్యసూత్రాలూ వివరించి చెప్పారు అది నాకెంతో ఉపకరించింది. నాకు అదులో ఎక్కువ ఆసక్తి కలిగించింది. అనుభవసిద్ధమైన తర్కము;

అనుభవసిద్ధమైన తర్కము లోహము మీద ఫ్యాక్టరీలకు వెడతాము. మాతోపాటు మనిన్ కూడ తప్పకుండా వస్తారు విషయాలను వివరించి చెబుతారు చేనుకు స్కోలో మొస్కా బెల్ ఫాస్నీ పొలెటరీ, లిఖచోవ్ మోటారు ఫ్యాక్టరీ చిన్న కార్లను తయారుచేసే కర్మాగారం మొదలయినవాటిని చూశాను. అలాంటి ఫ్యాక్టరీలను చూడటం నా జీవితంలో అదే ప్రథమం. మా విశ్వవిద్యాలయములో మాకు అనుభవసిద్ధమైన తర్కమునుచేసే వర్కుషాపులు కూడా వున్నాయి సేర్పరులయిన ఆర్ కిగున్, వి గాల్ జేవ్ గార్లు వాటికి డైరెక్టు చేస్తున్నారు. అందులో వెల్డింగు, పోతపని, లేకపని మొదలయినవి నేర్పబడతాయి. వాటిలో ఆధునిక పద్ధతులన్నిటినీ మాకు నేర్పడానికి వారు ఎంతో శ్రమపడతారు. ఆ విజ్ఞానం మాకు నిజంగా చాలా ఉపయోగకరమైనది.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ గద్వాల సమితి కార్యవర్గం ఎన్నిక

గద్వాల, ఏప్రిల్ 20

గద్వాల జాలికోన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ సర్వసాధారణ సమావేశానికి, ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మేడపాటి సూర్యారెడ్డిగారు అధ్యక్షత వహించారు- పదవీ సహాయ కార్యదర్శి, కోశాధికారులుకూడ హాజరయ్యారు- బడ్జెటు ఆమోదానంతరం యీ క్రింది కార్యవర్గం ఎన్నికయినది.

అధ్యక్షులు: శ్రీ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ కృష్ణస్వామి, కార్యదర్శి: శ్రీ కె- ఉస్మాన్ గని, సహాయ కార్యదర్శి: శ్రీ చంద్రశేఖర్ కోశాధికారి: శ్రీ యస్- టి. కృష్ణమాచారి. ఆడిటర్లు, శ్రీ సి- దశరథ, 2- శ్రీ ప్రభాకరరావు ....

దేవరకొండ వార్తలు

దేవరకొండ, ఏప్రిల్ 20

దేవరకొండలో ఈనెల 17వ తేదీ రాత్రి ఉరుములు మెరుపులతో, పెనుగాలివీచి భారీ వర్షము కురిసినది. విద్యుచ్ఛక్తిలైను, టెలిఫోన్ లైనుకు నష్టములుకలిగినది. స్థానికములో ఉన్న గోధుమ ఈస్టరన్ సర్కస్ పెనుగాలికి దేరా కూలిపోయి ఫర్నిచర్ యితర సామానులిని మొత్తము రూ- 50 వేలు నష్టంజరిగినట్లు తెలుస్తున్నది.

× + + +

దేవరకొండ ప్రాథమిక పాఠశాల నెం- 1 ఉపాధ్యాయుడు శ్రీ సయ్యద్ హుస్సేన్ ఒకరోజు వేతనము జాతీయ రక్షణనిధి ముఖ్యమంత్రికి పంపారు- వీరు గత అక్టోబరునుండి ఒకరోజు వేతనము ఇస్తున్నారు- దేశములో అత్యవసర పరిస్థితి ఉన్నంతవరకు ఒకరోజు వేతనము యిస్తానని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

....

రిజర్వు పోలీసు ఆత్మహత్య

మచిలీపట్నం, ఏప్రిల్ 20

స్థానిక మున్సిపల్ వాటర్ వర్క్స్ టాంకులో ఇటీవల ఒక సాయుధ రిజర్వుపోలీసు కానిస్టేబుల్ దూకి ఆత్మహత్య చేసుకొన్నాడు- ఈ కానిస్టేబుల్ కొంతకాలం నుండి నస్సెన్నకలో ఉన్నాడు- కుటుంబ బాధలవల్ల అతను ఆత్మహత్య చేసుకున్నట్టు భావించబడుతున్నది.

పౌర రక్షణలో శిక్షణ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

దేశంలోని ప్రతి రాష్ట్రములోనూ పౌర రక్షణలో శిక్షణ కార్యక్రమాలు కొనసాగించవలసిందిగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించింది. ఇటీవల జరిగిన రాష్ట్రముఖ్యమంత్రుల సమావేశంలో ఈ విషయం ప్రముఖముగా చర్చించబడి పై నిర్ణయం తీసుకోబడింది.

కొన్ని పొరుగుదేశాలవల్ల ఏర్పడుతున్నా ఉపద్రవం దృష్టిలో సూచనలు కనిపిస్తున్నాయని కారణముగా పౌర రక్షణలో శిక్షణకార్యక్రమాలు కొనసాగించవలసిందిగా కేంద్రప్రభుత్వము సూచించింది.

అటువంటి ఉపద్రవము ఏదయినా సంభవించితే ఎదుర్కొనటానికి దేశ రక్షణ దళాన్ని పటిష్టం చేయటానికి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తూవేఉందని అయినా పౌరులకుగూడా రక్షణ కార్యక్రమంలో శిక్షణనివ్వటం అవసరమని ఎట్టి పరిస్థితులలోనూ ఈ శిక్షణ కార్యక్రమాల్ని ఆటంకాని నడపించటముగానే కూడదని శ్రీమతి ఇందిరా గాంధీ ఇటీవల రాష్ట్రప్రభుత్వాలకు తెలియపర్చారు.

పశ్చిమాన్ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మూకగా ఆయుధాలను సరఫరాచేసే విషయంలో ప్రభుత్వము సుముఖంగా లేదని అయితే వివిధ రాష్ట్రాలలోనూ రైఫిల్ శిక్షణ కేంద్రాల్ని ప్రారంభించటం జరుగుతుందని తెలుస్తున్నది.

(యు పి ఎస్)

భువనగిరి శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం ఎన్నికలు

భువనగిరి, ఏప్రిల్ 20

ఈనెల 17వ తేదీన భువనగిరిలో శ్రీ వి. కాలకృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశమై ఈక్రిందివారితో శ్రీ సీతారామ అంజనేయ దేవస్థాన పరిపాలక కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు;

అధ్యక్షులు శ్రీ వి కాలకృష్ణారెడ్డి
ఉపాధ్యక్షులు శ్రీ పి శ్రీరాములు,
కార్యదర్శి శ్రీ కె నరసింహులు,
సహాయ కార్యదర్శి శ్రీ శివుని రామదాసు, కోశాధికారి శ్రీ గట్టుముక్కల యాదగిరి మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయినారు

ప్రమాదవశాత్తు ఒకకళాసీమృతి

రామముడి ఏప్రిల్ 20

స్థానిక ఆంధ్ర కాగితం మిల్లులో బ్లోటాంక్ పై 48 అడుగుల ఎత్తుపయి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు క్రిందపడి ఒక కళాసీ నిన్న యిక్కడ మరణించాడు-

---

అమెరికా నుండి వ్యవసాయోత్పత్తులు

పంపే సరుకులపై అధ్యక్షులు జాన్సన్ వివరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 20

విదేశీ సహకారాన్ని వినియోగించుకొని భారతదేశము ఆహారోత్పత్తిని పెంచగలదన్న ఆశాభావాన్ని అమెరికా అధ్యక్షులు వెలిబుచ్చారు.

భారతదేశములోని అనావృష్టులకు వెంటనే 85లక్షల టన్నుల ధాన్యాన్ని పంపమన్న కాంగ్రెస్ తీర్మానముపై సంతకంచేసినతర్వాత వీరిఆశాభావాన్ని వెల్లడించారు.

భారతదేశానికి సవంబరు మాసము వరకూ ఆహార పదార్థాలు పంపమని వీరు మరొకసారి సోవియట్ దేశాలకు విజ్ఞప్తిచేశారు.

భారతదేశానికి పంపే ఆహార ధాన్యాలకు సొమ్ము డాలర్లలోకాక రూపాయలలోనే వసూలు చేయమని తాము సూచించినట్లు కూడా జాన్సన్ ప్రకటించారు.

భారతదేశాన్ని ఆహారలోపంనుండి కరువుపరిస్థితులనుండి ఉద్ధరించటము అందరి కర్తవ్యమని అధ్యక్షులు అన్నారు.

భారత ప్రధాని వచ్చిన వెంటనే 85లక్షల టన్నుల ధాన్యాన్ని భారతదేశానికి పంపమని ఆర్డర్లు జారీ చేసిన విషయాన్ని జాన్సన్ ప్రస్తావించారు.

భారతదేశ ఆహార అవసరాలను గూర్చి శ్రీమతి గాంధీ మాచి చేసిన వాగ్దానినిబట్టి రెండు లక్షల టన్నుల మొక్కజొన్న 15కోట్ల పౌండ్ల వరి మరియు 12 50కోట్ల పౌండ్ల పాలపొడి 8,25,000-7లక్షలజేళ్ల పత్తి 30-40 లక్షల పౌండ్లపొగాకూ భారతదేశానికి పంపాలని ఆలోచిస్తున్నట్లు జాన్సన్ ప్రకటించారు.

చతుర్థ ప్రణాళికలో వైద్యవిద్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

చతుర్థ ప్రణాళికా కాలములో దేశంలో మరి మూడు వైద్య కళాశాలలు నెలకొల్పబడగలవు

ప్రస్తుతం దేశంలో 11,500 మందికి విద్యాబోధనా సౌకర్యాలుగల 86 వైద్యకళాశాలలున్నాయి. (ప్రభుత్వ ప్రైవేటు కాలాంశాలకి వీటి సంఖ్య 57 మాత్రమే)

చతుర్థ ప్రణాళికాకాలములో నెలకొల్పబడే 80 వైద్యకళాశాలల్లోను అయిదు ప్రాంతీయ కళాశాలలుంటాయి. ఇవి, ఉన్నత స్థాయిలో వైద్య విద్యను అందించటానికి, పరిశోధనలు కొనసాగించటానికి అనువుగా రూపొందించబడుతాయి.

1966 67 విద్యా సంవత్సరములో మరికొయిదుమంది విద్యార్థులు వైద్య కళాశాలల్లో ప్రవేశించటానికి గాను తగు సౌకర్యాలు కలిగించటం జరుగుతుంది (యు పి.ఎస్)

టర్కీరాజధానిలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

అంకారా, ఏప్రిల్ 20

అంకారా పట్టణ అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ రాకకు విరసన తెలుపుతూ, టర్కీ జాన్సన్ పెరట్ తొడ్డి కాదు; యాంకీ వెళ్ళిపో అన్న నినాదాలు పోనిస్తూ అట్టలు పట్టుకొని విద్యార్థులు ప్రదర్శనం చేశారు

ఇది తెలిసి, రస్క్ మరో మార్గాన వెళ్లారు.

ఈ సందర్భములో పోలీసులు 18 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

ప్రతిగ్రామానికీ ఒకబావి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

దేశంలోని ప్రతి గ్రామములోను మంచినీటి బావి నొకదాన్ని నిర్మించటానికి లేదా మంచినీరు లభించగలవేరే దైనవిధానాన్ని కల్పించటానికి పనుర్థ ప్రణాళిక సంకల్పించింది.

జాతీయ మంచినీటి సరఫరా, నీటి పారిశుద్ధ్య కార్యక్రమాలకు, అంటు జాడ్యాలు వేగంగా వ్యాపిస్తే దేశాలుల్లో నీటి రక్షణ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టటానికి, నీటియొద్దకి మిక్కుటంగా వుండే గిరిప్రాంతాల్లోనూ సరిహద్దు ప్రాంతాల్లోనూ, నీరేకరు వైన ప్రాంతాల్లోనూ మంచినీటిసౌకర్యాలు కలిగించటానికి ప్రత్యేకమయిన పథకమొకటి అమలుకొనబడుతుంది

1966-67 ఆర్థిక సంవత్సరాంతానికి ఈ పథకం క్రింద 6.62 కోట్ల రూపాయలు వ్యయమవుతుందని అంచనా లేయబడింది.

జాతీయ విస్తారాభివృద్ధి శాఖవారు అందించిన వివరాలనుసరించి 1965 మార్చి అంతానికి దేశములో మొత్తం 891,000 నూతులను కొత్తగా తవ్వటం లేదా పాతవాటికి మరమ్మత్తులు చేయటం జరిగిందని తెలుస్తున్నది.

(యు. పి. యస్)

బిటన్ నుండి రూ॥ 6.67కోట్ల అప్పు

న్యూఢిల్లీ ఏప్రిల్ 20

బిటన్ భారత దేశానికి ఇవ్వనున్న రెండవ అప్పుందాలపై నేడిక్కడ సంతకాలు చేయబడ్డాయి. ఈ రెండు ఋణాల మొత్తం రూ॥ 6 67 కోట్లు.

ఈ ఋణంనుండి పెద్ద మొత్తంలో రూ॥ 6 54 కోట్లువిలువగలయంత్రాలు భోపాల్ భారీ విద్యుత్ కర్మాగారం కొనుగోలుకుండి దిగుమతిజరగవలసి వుంది.

1965-66 లో భారత సహాయ కన్సార్షియమ్ క్రమ్బులో భారతదేశానికి రు॥ 45 కోట్ల అప్పు ఇస్తానని బిటన్ చేసిన వాగ్దానంలో పై అప్పు ఒక భాగం.

నేటి ఈ అప్పుందంపై భారతదేశం తరపున ఆర్థ

రిటెండర్ నోటీస్

తేది 1-5-1966 నుండి ఆరు మాసముల వరకు రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ పశుపోషణ, పాలశీతం లోని పశువుల ఆహారానికి అవసరమైన వజ్రాగ్రాలను సరఫరా చేయడానికి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తేది 7-5-1966 సాయంత్రం 3 గం॥ వరకు స్వీకరింపబడి అదేరోజు సాయంత్రం 3-30 గం. తెరవబడును.

టెండరు ఫారములు రాజేంద్రనగర్ లో ప్రభుత్వ పశుపోషణ, పాలశీతం మూపరింటెండెంటు వారి కార్యాలయం నుండి రూ॥ 5-10 పై చెల్లించి పొందవచ్చును.

టెండరు ఫారములను ఇతరుల పేర మార్చనీ బడదు. టెండరుఫారముల విలువ వాపసు యివ్వబడదు ఇతర వివరములను పై నుదహరించిన వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

(సం॥) పి. కృష్ణారెడ్డి
సూపరింటెండెంటు,
ప్రభుత్వపశుపోషణ, పాలశీతం
రాజేంద్రనగర్, హైదరాబాద్-30

నేటి రాత్రి — నేటి రాత్రి

విక్రమ్ ప్రొడక్షన్స్:
(రాష్ట్రపతి అవార్డు పొందిన చిత్రం)

అమరశిల్పి జక్కన్న

(ఈస్ట్మన్ కలర్)

కా॥ ఎ. నాగేశ్వరరావు. బి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, నాగయ్య,
నిర్మాత, దర్శకుడు: బి ఎస్. రంగా — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

ఐనంత్ - హైదరాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ

రేపే సా॥ 2-30 గం. మ్యాట్నీతో విడుదల

జకార్తా అంతర్జాతీయ చలన చిత్రోత్సవ బహుమతి పొందిన
రాజ్యం పిక్చర్స్:

* నర్తనశాల *

కా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, ఎల్. విజయలక్ష్మి రేలంగి.

రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

---నవయుగ

పురజనుల కోర్కెపై
రేపే సా॥ 3-00 గంటలకు మ్యాట్నీతో ప్రారంభం

చందమామ వారి

* దొంగల్లో దొర *

నిర్మాత: డి. ఎల్. నారాయణ — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

కా॥ ఎ. నాగేశ్వరరావు. జమున, గుమ్మడి, రేలంగి,
కీ॥ శే॥ ఆర్. నాగేశ్వరరావు.

కమల్- హైదరాబాద్
ఆటలు: 8-00, 6-15, 9-30

—నవయుగ

నేటి రాత్రి — నేటి రాత్రి

రత్నశ్రీ ఫిలింస్ వారి:

ప్రేమించి పెళ్ళి చేసుకో

దర్శకత్వం: కె. శంకర్ — సంగీతం: విశ్వనాథం, రామమూర్తి

కా॥ దేవిక, శివాజీగణేశన్, నాగయ్య వగైరా.

కమల్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్
ప్రతిరోజూ 3 ఆటలు: 8-00, 6-15, 9-30

—ఉషా రిలీజ్

నేడే చూడండి — నేడే చూడండి

మూవీస్టాన్ వారి:

ప్రీత్ న జానే రీత్

నిర్మాత: హెచ్. కె. రవి — దర్శకత్వం: యస్. బెనర్జీ — సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

కా॥ షర్మిలాఠాగూర్, బి. సరోజాదేవి విద్దూ, జానీవాకర్, నజీర్ హుస్సేన్, ధుమల్, ప్రవీణ్ చౌధరి, నిమాసింగ్ వగైరా.

అశోక్, ఆషా — హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్
రోజు 3 ఆటలు 8-00, 6-15, 9-30

—చిత్రలోక్ రిలీజ్

భార్యాభర్తల సామరస్యం

ఒక న్యాయాధిపతి అభిప్రాయం

టెక్సాస్ రాష్ట్రంలో భార్యాభర్తల మధ్య సంబంధము చెడిపోయినప్పుడు న్యాయస్థానములో న్యాయాధిపతి వారి మధ్య సామరస్యము కుదర్చడానికి ప్రయత్నిస్తాడు, అది సాధ్యపడకపోతేనే విడాకులు మంజూరు చేస్తాడు డా॥ సామ్ టెక్ అలాంటి న్యాయస్థానములో పనిచేస్తున్న ఒక న్యాయాధిపతి- కుటుంబములో కలతలకు దారితీసే కారణాల గురించి ఆయన తన అభిప్రాయాలను ఈమధ్య న్యాయములో తెలియజేశారు.

కుటుంబములో అంగాంగాలని మెలిసి పనిచేసుకుంటూ పొదువుగా సంసారం నడుపుకున్నట్లయితే చాలవరకు సామరస్యము నిర్వహిస్తుంది. పెళ్ళి చేసుకోబోయేముందు వధూవరులు కుటుంబ పోషణ, నిర్వహణ, ఖర్చు వెచ్చాలు మొదలైన విషయాల గురించి తన భాగస్వానితో అభిప్రాయాలు తెలుసుకోవడము మంచిది. కుటుంబ నిర్వహణకయ్యే ఖర్చు వెచ్చాల విషయములో చాలా మంది భార్యాభర్తల మధ్య కలతలు ఏర్పడి విడాకుల కోసమై కోర్టుకు రావడము నేడు తరుగుదుము. టెక్సాస్లోనాకియాలో సామ్యవాద సమాజము ఏర్పడింది. వారి కుటుంబ జీవితములో అనేక పురాతన భావాలు ఇంకా పూర్తిగా తొలిగిపోలేదు.

"తెలివి తక్కువగా ఉండవద్దు. నీ భార్య చేతికి డబ్బు మాత్రం ఇవ్వకు" అనేవాడు మామాన్న ఆయన తాను తెచ్చిన జీతమంతా మా అమ్మకిచ్చేవాడు. ఆమె ఆయనకు అప్పుడప్పుడు వీరు తాగడానికి డబ్బులిచ్చేది. కాబట్టి భార్యాభర్తల మధ్య సామరస్యము ఉండాలని నేనన కున్నాను. నేను నా భార్య ఉద్యోగాలుచేసి జీతాలు తెచ్చేవారము. అద్దె మా ఇంటికి కావలసిన సరుకుల ఖరీదులోనూ ఇద్దరము సగము సగం చెల్లించేవాళ్లము. కాని నేను పొద్దున్నపూట ఇంట్లో భోజనము చెయ్యవచ్చును అందుకు తగినట్లుగా ఇంట్లో డబ్బు ఇచ్చేవాడిని కాను ఆదాయానికి తగ్గ ఆయన తన భార్యకంటే రెండింతలు ఎక్కువగా డబ్బు సంపాదిస్తున్నాడు అని ఆయన తో ఇలా వాదించేది: "నేను నీకు ఏలోపమూ రానియ్యను. మనద్దరి డబ్బు తెరిసగం చేసుకుందాం. కొంత డబ్బు నిలవేసుకో వచ్చును కూడాను."

"నేను చస్తే ఆడదాని చేతికి డబ్బు ఇవ్వకు" అనేవాడాయన.

ప్రతి చిన్న ఖర్చూ పద్దు వ్రాసి ఆయనకు చెప్పవలసి వచ్చేది. ఈ వ్యవహారములో విసుగెత్తి పోయి "నన్ను నీకిష్టములుకుతున్నందుకు కూలీ, నబ్బు ఖర్చూ నాకియ్యి" అని అడిగింది భార్య ఆయనందుకు ఒప్పుకోడు.

యువకులైన భార్యాభర్తలు తమ హక్కుల గూర్చి, బాధ్యతల గురించి సరిగ్గా అర్థము చేసుకోక కుటుంబంలో డబ్బు విషయమై ఇలాంటి కలతలు తలెత్తడము జరుగుతుంది.

అయితే ఆడవాళ్లలోకూడా ఇలాంటి స్వార్థము అప్పుడప్పుడు కనిపిస్తూ ఉంటుంది. "నేను గడించినా గడించక పోయినా నన్ను పోషించే బాధ్యత నీది. కాబట్టి నేను గడించే డబ్బునాదే. నీకివ్వవలసిన అవసరములేదు" అని ఆడవాళ్ళు ఉన్నారు.

రెండవ రకానికి చెందినవారు, తమ భార్యల చేతిలో తమ జీతమంతా పెట్టి "ఇదిగో నాజీతమంతా. నాకు జాఫీకి, సిగరెట్లకి కొంత ఇచ్చి మిగిలింది నీ ఇష్టమొచ్చినట్టు చెయ్యి" అనే భర్తలు ఇది మంచి పద్ధతేనని మీరనవచ్చును కాని అందరి భార్యలూ పొదుపుగా సంసారము నడుపుకుంటారని చెప్పటానికి వీలులేదు; అదాయానికితగినట్టుగా ఖర్చు పెడతారనికూడా చెప్పలేము ఉదాహరణకుమాకోర్టుకుఇలాంటికేసు ఒకటి వచ్చింది. ఆమె ఇద్దరు బిడ్డల తల్లి జీతాల్లోచ్చే 210 కౌన్లు నెలాఖరుదాకముందే ఆమె చక్కగా సంసారము నెరపుకోవచ్చునని చెబితే ఆమె నమ్మింది కాదు. ఆమెకు పొదుపరితనము లేదని భర్త ఫిర్యాదు చేయగా, ఆమె తన చేతిలోని డబ్బు టేబిలుమీద పడేసి, "సరే ఇక నీ ఇష్టమొచ్చినట్టూ చేసుకో, నువ్వే వండుకో" అన్నది.

నంజాబు విభజన

నందా సూచనలకు సంత్ ఫతేసింగ్ వ్యతిరేకత

అమృతసర్, ఏప్రిల్ 20

పంజాబు విభజనకు హోం మంత్రి శ్రీ నందా చేసిన సూచనలకు, అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ వ్యతిరేకించారు.

సంత్ ఫతేసింగ్ ముఖ్యమంత్రి శ్రీ రావిన్ చవాన్ నాయకుల్తో సంప్రదింపులు జరిపిన విషయ ఒక ప్రకటన చేశారు. సుజాత సమస్యకు శ్రీనందా మార్గ, తెగ కలుగు పులుముకున్నారని విరసాన్నారు.

వ్యవసాయోత్పత్తులకు కనీసపు ధరలు

వ్యవసాయ దారులకు రక్షణ కల్పించేదుకు కృషి

కొత్తఢిల్లీ ఏప్రిల్ 21

ఈనెల 20 21వ తేదీలలో ఇక్కడ జరుగనున్న కేంద్ర మార్కెటింగ్ సంఘాల అధ్యక్షులు, ప్రధాన నిర్వాహకాధికారులు, వివిధ రాష్ట్రాల వ్యవసాయ సంఘాల రిజిస్ట్రార్లు సమావేశములో వ్యవసాయోత్పత్తులకు కనీసపు ధర సాధించి పెట్టడం ద్వారా వ్యవసాయ దారులకు రక్షణ కల్పించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చిస్తారు ఇతర అంశాలతోపాటు వివిధ రాష్ట్రాలకుధ్య ఆహారధాన్యాల క్రయ విక్రయం సహకార సంఘాల ద్వారా వ్యవసాయోత్పత్తులు ఎగుమతులను గురించి కూడా చర్చిస్తారు.

ఈరంగ వేళాన్ని కేంద్రవ్యవసాయ సహకారశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్ డి మిశ్రా ప్రారంభిస్తారు ఈ సమావేశములో కేంద్ర ఆహార, వ్యవసాయ, సహకారశాఖ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యము కూడా పాల్గొనగిస్తారు. ...

విదేశాలకు పోస్టు ద్వారా చిన్నబంగీలు

మే ప్రథమతేదీనుంచి కొత్త సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

చిన్న బంగీలు విదేశాలకు పోస్టు ద్వారా పంపే దుకు వచ్చేనెల 1వతేదీ నుంచి వీలు కల్పిస్తున్నారు. అతి తక్కువ ప్రమాణాలో వాణిజ్యపు సరుకులను బంగీలుకట్టి విదేశాలకు (148 దేశాలకు) పంపుకొనవచ్చును. ఈబంగీల బరువు ఒక కిలోగ్రాముకు మించకూడదు వీటిని కనీసపు రుసుము 80 పైసలు ఉంటుంది వీటిలో కస్టమ్స్ శాఖకిచ్చే అనుమతి పత్రం కూడా జత పరచాలి. లోపలి వస్తువులను అవసరమయితే విప్పదీసి పరీక్షించడానికి వీలుగా బంగీలు కట్టాలి. ఈ పద్ధతి కింద బంగీలు మామూలు పోస్టులో గాని, రిజిస్టరుచేసిగాని పంపవచ్చును.

....

సవ్యసాహితీ సమితి "నవలికల పోటీ"

హైదరాబాదు, ఏప్రిల్ 21

నవ్యసాహితీ సమితి, నవలిక అనేపోటీ ఏర్పరిచినది. నవలిక అరశాయి పేజీలో ఒకవైపు వ్రాయబడి 120 పేజీలకు మించరాదు. ఇతివృత్త మేదయినా కావచ్చు. అశ్లీలాలు, అనుకరణలు నిరుత్సాహపరిచబడవు. రచనలు స్వంతమైనవి వుండాలి. ఉత్తమ రచనలకు ప్రథమ బహుమతి 150 రూ॥ లు రెండవ బహుమతి రూ॥ 100 లు బహుమతి పొందిన నవలికలు సమితి ప్రచురించి రచయితలకు పారితోషికము యివ్వగలదు. నవలికలు పంపు ఆఖరు తేది 1-6 1966.

నవలికలు: శ్రీ పోతుకూచి సాంబశివరావు ప్రధానకార్యదర్శి
208 న్యూబోయిగూడ
సికింద్రాబాదు చిరునామాకు పంపవలెను.

తమ భార్యలు డబ్బు ఎలా ఖర్చు పెట్టకూడదు చుట్టించుకొని భర్తల వలనే, ప్రతి చిన్న ఖర్చుకీపద్దు వ్రాసే వాళ్ళూ ఉన్నారు. వీళ్లకి తమ భార్యలు పెట్టే ఖర్చులవట్ల తరగా అసంతృప్తి కల్గుతుంది. కాళ్లు రోజూ కొంతడబ్బు తమ భార్యలకిచ్చి అది ఎలా ఖర్చుపెట్టారని లెక్క చెప్పమంటూ ఉంటారు. వారికి సంతృప్తి లేకపోగానే తామే బజారుకు వెళ్ళి సామానులు కొనుక్కుని వస్తూ ఉంటారు. మాకోర్టుకు వచ్చిన ఒక ఆయన నిజముగా ఈ విధమైన పద్దులు వ్రాసేవాడు. అయితే ఎంత జాగ్రత్తగా పద్దులు వ్రాసినా, చివరికి ఆతని భార్య తన ఖర్చులకు పద్దులు వ్రాయడానికి నిరాకరించడమువల్ల ఆతని జీవితం ఆర్థిక వ్యవస్థ గందరగోళమైపోయింది.

కొంతమంది భార్యాభర్తలు తాము సంపాదించే డబ్బుతో కొంత భాగాన్ని వేరే దాచిపెడుతూ ఉంటారు. అయితే ఆ విధముగా కూడబెట్టిన డబ్బును వారు పద్విడియోగము చేస్తే చిక్కు రాదు. వారిని ఇద్దరిలో ఒకరుగాని, ఇద్దరుగాని ఏదైనా అవసరమైన ఖర్చు పెట్టడముతో అభిప్రాయ భేదాలు వచ్చేస్తాయి ఈ విధముగా దాచిపెట్టుకున్న డబ్బుతో కుటుంబానికి కావలసిన వస్తువులూ, వస్త్రములూ, కొనుక్కుంటూ సుఖముగా జీవనాలు చేస్తున్నకుటుంబాలుకూడా ఉన్నాయి.

- డా॥ ఎఫ్. పాలెక్

ఇండోనేషియాలో రెండు రహస్య రేడియో ప్రసార కేంద్రాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఇండోనేషియాలో రెండు రహస్య రేడియో ప్రసార కేంద్రాలు నిర్వహించబడుతున్నట్లు. కౌలాలంపూర్, టోకియో లోకలు వెల్లడించారు.

ఈ రహస్య రేడియో కేంద్రాలు జేస్తున్న ప్రసారాలు విప్లవాన్ని ప్రబోధించేవి. ప్రెసిడెంట్ సుకర్నోను, ఇండోనేషియాలో నేడు అధికారంలో వున్న సైనికాధికారులను ఇరికిస్తూగా ఇండిస్తున్నాయని తెలుస్తున్నది.

ఈరెండిటిలోనూ శ్రీ సజాలాలో ఉన్నట్లు భావపడింది; రెండో కేంద్ర స్థావరం మాత్రం ఇతరకూ బయట పడలేదు. (యు పి. యస్).

ఎరువుల పరిశ్రమలో అధికంగా విదేశీ సహకారం తప్పదు

శ్రీమతి ఇందిరా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఎరువుల పరిశ్రమలో ప్రయివేటు రంగములో విదేశ సహకారాన్ని అత్యధికంగా ఆహ్వానించి నందువల్ల జాతీయ ప్రయోజనాలకు భంగము కాజేరదని నేనెక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వివరించారు.

పార్లమెంటు సభ్యులతో వారు ప్రసంగిస్తూ భారత పారిశ్రామిక వేత్తలు తక్కువ సంఖ్యలో విదేశ పారిశ్రామిక వేత్తలు అధికసంఖ్యలో వున్న పరిశ్రమలు మనకు కొత్త విజ్ఞానాన్ని అందిస్తాయి.

దేశానికి ఎరువులు అత్యవసరముగా కావలసి వున్నందున విదేశీ పెట్టుబడిదారుల సహకారాన్ని పొందక తప్పదని శ్రీమతి గాంధి స్పష్టీకరించారు.

....

మూడవ ప్రణాళిక పంచదార ఉత్పత్తి లక్ష్యం

దాదాపు అందుకున్నామని ఆహారశాఖ ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 20

మూడవ ప్రణాళికాంతానికి పంచదార ఉత్పత్తి లక్ష్యం 85 లక్షల టన్నులను దాదాపు చేరుకోగలుగుతున్నామని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ ఉపమంత్రి ఎ. ఎస్. మీనాడె నేడు లోక్‌సభలో తెలిపారు.

ప్రభుత్వం అదనముగా విడుదల చేయ నిర్ణయించిన చక్కెరను కలుపుకొంటే పంచదార పై కంట్రోలు లేని సమయములో దేశములో విడుదలచేసే పంచదారంతో ఇప్పుడు అంత వుండగలదు పట్టణ ప్రాంతాలు కాక గ్రామాల చక్కెర అవసరాలు కూడా పూర్తిగా తీర్చబడుతున్నవి.

....

బెహబూబ్ నగర్‌లో ముగ్గురు కవులకు ప్రభుత్వ సన్మానం

మహబూబ్ నగర్, ఏప్రిల్ 20

మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ముగ్గురు కవులకు ఇటీవల మునిసిపల్ టౌన్ హాలులో ప్రభుత్వ సన్మానము జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి కె యస్. హమ్మద్ ఏర్పాటు చేసిన ఈసన్మాన మహోత్సవానికి జిల్లా కలెక్టరు శ్రీ యస్. యన్ ఆదంట అధ్యక్షత వహించారు.

సన్మానితులైన కవులు శ్రీ గడియారము రామకృష్ణ శర్మ (అలంపూర్) శ్రీ బాలబ్రహ్మచారి (డోర్) శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి (గద్వాల), ఈ సందర్భములో కలెక్టరు శ్రీ ఆదంట ప్రసంగిస్తూ కవులు, రచయితలు దేశ అభ్యున్నతికి సాగుతున్న మహోన్నత కృషిని దృష్టియందుంచుకొని రచనలు సాగించాలని అభ్యర్థించారు. దేశ పునర్నిర్మాణములో రచయితల బాధ్యత విస్మరించరానిదని ఆయన పేర్కొన్నారు.

ఈ సన్మానోత్సవానికి నగరములోని పార్టీ లైడర్ సుశ్రీ శ్రీ నూర్ సంగయ్య ప్రారంభోత్సవము చేశారు. శ్రీ గడియారము రామకృష్ణశర్మ శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి దేశ పౌరుల ప్రోత్సాహముతో రచనలుచేసి తమ పాత్ర నిర్వహించారని ఆయన ప్రశంసించారు.

ఆతరువాత స్థానిక కళాకారుల లెప్పరర్ శ్రీ వి బుచ్చారెడ్డి కవులను సభికులకు పరిచయము చేశారు.

సన్మానితులైన కవులకు రూ॥ 100 చొప్పున పారితోషికములు జిల్లాధ్యక్షుడు శ్రీ రామమూర్తి, చిత్రకారుడు చారు.

శ్రీ గడియారం రామకృష్ణ శర్మ తమ పద్యాలను చదివి సభికులను రంజింపచేశారు

శ్రీ బాలబ్రహ్మచారి మూడేళ్ళ ప్రాయములో దృష్టి కోల్పోయి దాదాపు కనిపించకనే వ్యవసాయ దారులకు ఉపయోగపడే ఉత్తమ కవులు వారు అనుభవాలు వివరించారు.

శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి సమాజములోని జాడ్య పరిస్థితులను చిత్రిస్తూ తమ కవితాగానం చేశారు.

శ్రీ రామ్ రంగారావు వందన సమర్పణము చేశారు.

జకార్తాలో చైనీస్ కాన్సులేట్ కార్యాలయంపై మళ్ళీదాడి

జకార్తా ఏప్రిల్ 20

200మంది ఇండోనేషియన్ విద్యార్థులు నేడు జకార్తాలోని చైనీస్ కాన్సులేట్ కార్యాలయములోకి బలవంతముగా చొరబడి కొన్ని గంటలపాటు అక్కడే గడిపారు.

ఈసారి వైపుగుండి చైనీస్ పతాకాన్ని దించివేసి ఇండోనేషియన్ పతాకాన్ని ఎగుర వేశారు.

కార్యాలయములో ఉంటున్న చైనీస్ అధికారులు ఎవ్వరినీ విరోధించలేదు.

●

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ బహుమానాలు

లక్నో, ఏప్రిల్ 21

హిందీ, ఉర్దూ, సంస్కృత గ్రంథాన్ని రచించిన 68 మంది రచయితలకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 55 వేల రూపాయలకు పైగా నగదు బహుమానాలు ప్రదానం చేసింది.

ఢిల్లీ విశ్వ విద్యాలయానికి చెందిన డా. నాగేంద్ర జాతీయానికి చెందిన శ్రీ అబ్దుల్ వజీద వ్యాఖ్యాదీ, వారణాసికి చెందిన శ్రీ మధుర ప్రసాదు దీక్షిత్‌లు ఒక్కొక్కరూ 5 వేల రూపాయలు ప్రత్యేక బహుమానాన్ని పొందారు. (యు- పి- యస్-)

అరబ్ దేశాల్లో పాకిస్తాన్ విష్ప్రచారం

న్యూఢిల్లీ ఏప్రిల్ 20

అరబ్ దేశాల్లో తను కొనసాగిస్తున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని పాకిస్తాన్ ఇటీవల ఉద్ధృతం చేసింది.

ఇరాక్, టర్కీ, జోర్డాన్, సౌదీ అరేబియాలలోని పాకిస్తాన్ దౌత్య కార్యాలయాలకు ఈ నెల ఐదుగురు వున్న వార్తా ప్రసార ప్రచారశాఖలు, భారత్‌వ్యతిరేక ప్రచారాన్ని ప్రతిరోజు ప్రకటనల ద్వారానూ, ప్రత్యేక ప్రకటనల ద్వారానూ విడుదల చేస్తున్నవి- ఆశ్చర్యం ఏమంటే భారతదేశం. పాకిస్తాన్‌ను రెచ్చగొట్టే విష ప్రచారాన్ని ప్రోత్సహించిందని ఈ కార్యాలయాలు తమ పత్రికా ప్రకటనల్లో ఆరోపిస్తున్నవి.

"ఇటీవల ఐక్య రాజ్య సమితిలో భారత ప్రతినిధి శ్రీ జి- పార్థసారథి సమర్పించిన లేఖను ప్రస్తుతిస్తూ కాశ్మీరుకు ఒప్పందాన్ని అమలు జరిపించే విధానం ఇది కాదంటూ సమితిలోని పాకిస్తాన్ ప్రతినిధి మిస్టర్ అహ్మద్ అలీ వ్యాఖ్యానించాడు-

ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతములోని ఆజాద్ కాశ్మీర్ రేడియో భారత్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారాన్ని కొనసాగిస్తూనే ఉంది- స్వయం నిర్ణయ హక్కుకయి పోరాడ వలసిందిగా ఆజాద్ కాశ్మీర్ రహస్యవాది కాశ్మీరు ప్రజలను రెచ్చగొట్టే ప్రసారాలు చేస్తున్నది- (యు- పి- యస్-)

రేపే సా॥ 3-30కు గొప్ప ప్రారంభం

దర్శకత్వం:

ఏరాత్ ఫిర్ న ఆయేగి

(వయోజనులకు మాత్రమే)

కా॥ పృథ్వీరాజ్, షర్మిలాటాగూర్, కైలాష్‌కుమార్, ముంతాజ్, విశ్వజీత్.

దర్శకత్వం: ప్రీత్ — సంగీతం: ఒ పి నయ్యర్

మనోహర్- సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
నేటిరాత్రి: "షీ దిల్"

—ఆగస్ట్ విక్చర్స్ రిలీజ్

నుకిర్కోకు మిజోలాయకుడిలేఖ

లోకసభలో డా॥ లాల్ హియాచే నకలు అందజేత

న్యూఢిల్లీ ఏప్రిల్ 20

మిజో నేషనల్ ఫ్రంట్ ప్రెసిడెంట్ లాల్‌డింగా ఇండోనేషియా ప్రెసిడెంట్ సుకర్నోకు ప్రత్యేక ఉత్తరము పై నేడు లోక్‌సభలో శ్రీప్రవాగుద్ధానికి దారి తీసింది

డా॥ రామనోహర్ లోహియా ఆ ఉత్తరము నకలును సభకు అందజేస్తూ ఇలాంటి ఉత్తరాలు వ్రాయడము దేశద్రోహానికి దారి తీస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అస్సాం సభ్యుడు శ్రీ టి. స్వెల్ డా॥ లోహియాను సమర్థించారు.

శ్రీ సంచా జరిపిస్తూ మిజోల తిరుగుబాటును శాంతముగా అణచివేస్తున్నాము కనుక భయమేమి లేదని హామీ ఇచ్చారు.

12వ సంయుక్త వారం



నవయుగ

దీపక్ — అజంతా
హైదరాబాద్ — సికింద్రాబాద్
ఆటలు: 2-00, 5-45, 9-30
మరియు శ్రీనివాస్-వరంగల్

రేపే మ॥ 12-30 కు గొప్ప విడుదల

ఎన్నడూ సమ్మేళనంకాని రజతోత్సవ తారలతోనిండిన మహత్తర గాథాచిత్రం

సర్గం చిత్రాస్:

"ఇన్సాఫ్"

(కొంతభాగం హైదరాబాద్‌లో తీయబడింది)

కా॥ పృథ్వీరాజ్, బాలాసింగ్ ప్రవీన్ కౌదర్, అజాత్, ఇందిర, సుందర్, టున్ టున్, జానీవిస్కీ, నిరంజన్ శర్మ, కామెడీ అంకర్, హెలెన్, లలితాపవార్, మేరీ.

దర్శకత్వం: రాధాకాంత్ — సంగీతం: ఉషాఖన్న

ఒకే పర్యాయం:
సుభాష్ మూసీరాబాద్ — షీష్‌మహల్ అమీర్‌పేట్
శుక్ర శని, ఆదివారం 4 ఆటలు:
మ॥ 12-30, 3-30, 6-30, 9-30

-ఆగస్ట్ విక్చర్స్ రిలీజ్

13వ సంయుక్త వారం



రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్

వైకుంఠ

దర్శకత్వం: శ్రీధరరావు, రాజ్యం
నిర్మాత: కె. సుబ్రహ్మణ్యేశ్వరరావు

సంగీతం: ఘంటసాల

కా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ వాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, శ్రీకాంతి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ రాజేశ్వర్
హైదరాబాద్ — సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 1-45, 5-30, 9-15
రాజేశ్వర్‌లో ఆఖరి 3 ఆటలు
రాజరాజేశ్వరి-వరంగల్

15వ సంయుక్త వారం

కల్పనాలోక్స్:

కాజల్

(ఈస్ట్మన్ కలర్)



కా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, ధర్మేంద్ర, పద్మిని,
హెలెన్ & మహమూద్

దర్శకత్వం: రామ్మహేశ్వరి
సంగీతం: రవి

లిబర్టీ — ప్రకాష్
హైదరాబాద్ — హైదరాబాద్
ఆటలు: 3-00 6-15, 9-30

నటరాజ్- సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-15, 9-30
మరియు రీగల్ — రీగల్
కరీంనగర్ — లాతూర్
ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

నేటి రాత్రి

గూఢచారిత్వపు అత్యున్నతమైన గాథా చిత్రం.

ఓ. ఎస్. ఎస్. 117 మిషన్ ఫర్ ఎ కిల్లర్

(వయోజనులకు మాత్రమే)
(ఈస్ట్మన్ కలర్, ఫ్రెంచ్ స్కోప్)

కా॥ మైలేన్ డెమాంగేట్, ఫ్రెడరిక్ స్టాఫర్డ్.
దర్శకత్వం: ఆండ్రే హునెబెలె

నాజ్- హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30

-విజయ రిలీజ్

రేపే ఉ॥ 11-0 గం. బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు విజయాబాముయొక్క బ్రహ్మాండమైన చిత్రరాజం

నవరాత్రి

జ్యోతిలక్ష్మి సుప్రభాత్ జగపతిరావు రామారావు

తా: ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, గెస్టు ఆర్టిస్టులు: అగ్గిరాజు, జమున, జయలలితా, శాంచన, గిరిజ, సూర్యకాంతం, గీతాంజలి, నాగయ్య.

బసంత్ హైద్రాబాద్ — **అలంకార్** నిజాం॥బాద్

రేపటినుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు:

ఉ॥ 11.00, 2-30, 6-00, 9-30

మరియు **రామా** - వరంగల్

అడ్వాన్స్ బుకింగ్

రెండు థియేటర్లలోను పై తరగతులకు మీ సీట్లు ఆటల వేళలలో రిజర్వు చేయించుకొనండి.

తదుపరి మార్పు: పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్ -నవయుగ

నేడే సా॥ 6-30 కు విడుదల

బాబూమూవీస్ :

* మూగ మనసులు *

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, జమున, గుమ్మడి, సూర్యకాంతం.
సంగీతం: కె. వి. మహాదేవన్

రీగల్ - (ఖైరతాబాద్)
ఆటలు: 6-30, 9-30.

రేపే మార్నింగ్ షో తో గొప్ప ప్రారంభం

ఎ. వి. యమ్. ప్రొడక్షన్స్ వారి:

* లాడ్లా *

దర్శకత్వం: కృష్ణన్ పంజు
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
తా॥ బలరాజ్ సహాని, నిరూప్ రాయ్, కుముద్ చుగాని వగైరా.

రాయల్, ఆషా హైద్రాబాద్, — **నటరాజ్** నిజాం॥బాద్
ప్రతిరోజూ 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9-30
మరియు **అప్సర** హైదరాబాద్ — **రమేష్** నిజామాబాద్ — **చంద్రకాంత్** రాయచూర్

AVM PRODUCTIONS

మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ విడుదల

గోధుమ మనకవలు ఎక్కడి నుంచి వచ్చింది?

మాస్కో, ఏప్రిల్ 20

1960 దశకములో పశ్చిమ జార్జియన్ పర్వతాలలో ఎర్రకమియన్ వ్లాదిమిర్ మెనబ్దెకు ఒక అపూర్వ వస్తువు దొరికింది. అదేమంటే శిలారూపమై పోయిన "మందూరి" అనే గోధుమ మొక్క. ఈరకము గోధుమ మనకి ఇప్పుడెక్కడా కనబడదు. ఆనాళములో ఆ ప్రాంతములో కాల్చిన్ జాతి ప్రజలు నివసించేవారు. వారు తరతరాలుగా యీ "మందూరి" గోధుమను చిన్న చిన్న మడులలో పండించి దానితో రొట్టెలు చేసుకునేవారు అయితే ఆరొట్టెలను కొన్ని సందర్భాలలో మాత్రమే అంటే గౌరవనీయులైన అతిథులువచ్చినప్పుడు మాత్రమే తయారు చేసేవారు.

ఆ ప్రాంతములోనే వృక్ష శాస్త్రజ్ఞులకుకూడా ప్రీ. పూ. అయిదారు వేల సంవత్సరాల క్రితము పండించనబడే "మఖ" "కొల్చిస్ వ్రెట్టు" అనే రకపు గోధుమ మొక్కలు వాటికి సంబంధించిన మరికొన్ని రకాలూ దొరికాయి. వీటన్నిటికీ అడవి గోధుమ లక్షణాలున్నాయి. అడవి గోధుమను కోసి మార్చిడి చేయడము సాధ్యముకాదు కనుక, ఆకాలములో ప్రజలు చిన్న పంగల కర్రలాంటి సాధనముతో గోధుమ కంకులను తమ బుట్టలలోకి రాలగొడుతూ ఉండేవారని ఆ ప్రాంతములో దొరికిన "మఖ" అనే కర్రపుల్ల సాధనము అనేవని వ్లాదిమిర్ మెనబ్దె అభిప్రాయ పడుతున్నారు. దానికి తగినట్టుగానే అడవి గోధుమ కంకులలోని గింజలకు రెండు సున్నితమైన జాయింట్లుగల చెవులుండేవి పుల్లతో మెల్లగా కొడితే అవి తేలికగా రాలిపోతాయి.

శిలారూపం చెందిన కాయధాన్యాలను పేకరించి పరిశీలించడం మూలముగా వ్లాదిమిర్ మెనబ్దెకు భూగోళము మీద గోధుమ గింజయొక్క పుట్టుక గురించి దాని పరిణామములో వివిధ దశలను గురించి నిర్ధారణ చేయగల్గారు.

ఈనాడు మనం పండించే మెత్తని కాయధాన్యాలు ప్రాచీన కొల్చిస్ కాయధాన్యాలనుంచి ఉద్భవించి పరిణామము చెందినవేనని ఆయని అంటున్నారు. వీటన్నిటికీ విశాలమైనది ప్రాచీన అసియాలో పండించబడే గోధుమేనని అక్కడనుంచే అది పాత, కొత్త ప్రపంచానికి వ్యాపించిందని ఆయన సిద్ధాంతం. ఈగోధుమ రకాలు అడవి గోధుమల స్థితిలోనేలేవు. దానికి కారణం మానవుడు వాటిలో మంచి రకాలను ఎన్నుకోనేసి వాటిని పండించడమేనని ఆయన వాదం.

పశ్చిమ జార్జియాలో పండించబడే గోధుమను గురించి ఇతర ప్రాంతాల వారికి కూడా తెలుసు ఆగోధుమకూ శిలారూపమైపోయిన 'మందూరి' 'మఖ' అనే ప్రాచీన గోధుమకూ తేడా ఏమీలేదు. రాతియుగానికి చెందిన గోధుమను ఇంకా పండించుతూన్న రివల్లిక్ జార్జియా ఒక్కటే.

జార్జియన్ గోధుమలాలా వాణ్యమైనది. స్థానిక రకాలతో వాటికి సంకర మొనర్చి పెంచే మొక్కలు ఎక్కువ వంటను ఇస్తున్నాయి. ఈ మొక్కలకు వాటి ప్రాచీన విశాలమహుల కుండే జీవశాస్త్ర సంబంధమైన మృదుత్వము సంక్రమించింది.

"మందూరి" మనలను ఎక్కువ ఆకర్షిస్తోంది, అన్నారు. ఎకడమీషియన్ మెనబ్దెకు ప్రాచీన గోధుమకు బూజు పట్టడమనే తెలుగురాదు.

రాతియుగపు మానవుడు పండించిన రకరకాల గోధుమలను పేకరించి భద్రపర్చే మ్యూజియం ఒకటి పశ్చిమ జార్జియా పర్వత ప్రాంతమైన కాలిశెట్ ఖుమిలో నెలకొల్పబడుతోంది.

జాతీయ చిన్న తరహా పరిశ్రమల మండలి

సాధించిన విజయాల వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

జాతీయ చిన్నతరహా పరిశ్రమల మండలి సాధించిన విశేషమైన అభివృద్ధిని, ఇటీవలన్యూఢిల్లీలో నిర్వహించబడిన ప్రత్యేక ప్రదర్శన సందర్భంలో మండలి డైరక్టర్ శ్రీ కె. యల్. నంజప్ప తదితరఅధికారులు వివరించారు

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికై ఈమండలివారు చేస్తున్న అవిరళ కృషి ఆప్రదర్శనలో ప్రత్యక్షంగా చిరూపించటం జరిగిందని చెప్పాలి.

1965 సంవత్సరానికి ఈ మండలి వాయిదాపై కొనగోలు పథకంపై 87.46 కోట్ల విలువకు 18240 దరఖాస్తులను పరిశీలించింది. ప్రత్యేక పరిశీలనానంతరం వీటిలో 49.96 కోట్ల రూపాయల విలువకు 18805 దరఖాస్తులను ఆమోదించి సహకారం అందించటం జరిగింది.

1965 అంతానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని 5989 చిన్నచిన్న పారిశ్రామిక సంస్థలకు 28.81కోట్ల రూపాయల విలువకు యంత్రాల్ని పరఫరా చేయటం జరిగింది. ఈ సహకారములో 60శాతం, దేశంలోని 10 ప్రముఖ పట్టణాలకు అభించింది.

వాయిదాపద్ధతిపై యంత్రాల్ని పరఫరాచేయబడిన 5939 చిన్న తరహా పారిశ్రామిక సంస్థలకు 2500కొత్తవి. అదివరకు పరిశ్రమలలో ఉద్యోగులుగా పనిచేసి, స్వయంగా పరిశ్రమను ప్రారంభించాలనే సంకల్పంతో చిన్నచిన్న మొత్తాలను కూడబెట్టి కొందరుధైర్యముతో పారిశ్రామికరంగంలోకి దూకారు. వారికి మండలి పూర్తి సహకారాన్ని అందజేసి, చిన్న తరహా కొత్త పరిశ్రమలను ప్రారంభించటానికి ప్రోత్సాహమిచ్చింది.

అమెరికా, జర్మనీ, జపాన్ ప్రభుత్వాల సహకారంతో ఈ మండలి రాజకోట్, జలంధర్, హైదరాబాద్ నగరాలలో ఆదర్శయుత పారిశ్రామిక ఉత్పత్తి శిక్షణ కేంద్రాల్ని ప్రారంభించింది. ఈ కేంద్రాలలో, ఇటు విద్యాలయంలోనూ అటు కర్మాగారంలోనూ నిర్వహించబడే ప్రత్యక్ష, పరోక్ష శిక్షణను కార్మికుల స్థాయినుంచి ఇంజనీరింగ్ పట్టభద్రులవరకూ విస్తృతము చేయబడింది.

దేశంలోని మొత్తం పారిశ్రామికోత్పత్తిలో 30 శాతాన్ని 90వేల చిన్న తరహా పారిశ్రామిక సంస్థలు సాధిస్తూ 20 లక్షల మందికి పనులు కల్పిస్తున్నాయి, (యు.పి.యస్)

--

నాట్య విద్యాలయ రిపర్టరీచే "నిజం" నాటక ప్రదర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 20

రంగస్థలాభివృద్ధికి నటీనటుల కృషి ఎంత ముఖ్యమో సహృదయులైన ప్రేక్షకుల అభిమానం కూడా అంత ముఖ్యమే. ఈ సత్యాన్ని ప్రస్ఫుటం చేస్తూ యువకులలో నాటకాలపట్ల అదరాభిమానాలు, ఆసక్తి పెంపొందించటం కోసం నాట్యవిద్యాలయ రిపర్టరీవారు తలపెట్టిన కార్యక్రమం కింద ఈనెల 16, 17 తేదీలలో హైదరాబాదు రవీంద్ర భారతి "మినీ థియేటరులో" "నిజం" నాటకం ప్రదర్శించారు. శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి వ్రాసిన నాటకాన్ని చక్కగా సంక్షిప్త పరచి మూడురంగాల నాటకంగా రూపొందించారు

క్రమబద్ధమైన శిక్షణలో తయారుచేసి, నిర్దుష్టంగా ప్రదర్శించిన నాటకంయిది. "రిపర్టరీ" నాటకకళాభివృద్ధికిచేస్తున్న మంచికృషికి ఈనాటకం మరొక ఉదాహరణ. నటీనటులంతా వాగా నటించారు.

ప్రధాన పాత్రలు వహించినవారే కాక, చిన్న పాత్రలు వహించినవారు కూడా తమనటనలో ప్రత్యేకచూపడం గమనార్హం. రిపర్టరీ నాటకాలలో కానవచ్చే వైశిష్ట్యం ఇదొకటి. రంగాలంకరణ బాగుంది. ప్రకటించిన సమయానికి తప్పక ప్రారంభించి సకాలములో ముగించడం మరొక విశేషం. నాటకరంగంతో క్రమశిక్షణ ఎలా పాటించాలో రిపర్టరీద్వారా ఇతర సమాజాలు గ్రహించడం వాంఛనీయము. అంతేకాదు. నాటకనిర్మాణం ప్రదర్శనలను గురించి ఎన్నో మంచి అంశాలు వీరి ప్రదర్శనలమట్టి తెలుసుకోవచ్చును.

ఈ "నిజం" నాటకంలో కుమారి లక్ష్మి, శ్రీయుతులు రవీంద్రరెడ్డి, ఆనంద మోహన్, రామలింగశర్మ, చైనులు, రాంగోపాల్, విశ్వేశ్వరరావు, సోమేశ్వరరావు, చంద్రశేఖరరావు, ఎర్రియా, సాయిబాబా, పార్థసారథి ప్రభృతులు పాల్గొన్నారు.

ఖమ్మం, ఏప్రిల్ 20

గతవారం కేంద్రమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఇచ్చటివచ్చినప్పుడు స్థానిక ఇంటర్ నేషనల్ టూరిస్టుక్లబ్ సమర్పించిన సన్మాన పత్రంలో ఖమ్మంలో ఒక టూరిస్టు ఆఫీసును తెరవాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరబడినది సదరన్ ఎక్స్ ప్రెస్ గ్రాండ్ ట్రంక్ ఎక్స్ ప్రెస్ ఆగేలా చేయాలనికూడా కోరబడినది.

శ్రీమతి రాఘవమ్మ ప్రభోనందరెడ్డి 15వతేదీన గుంటూరులో పోలీసు అర్బన్ గృహానికి శంకుస్థాపన చేశారు ఈ సమావేశానికి శ్రీ కె. ప్రభోనందరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రాణవాయు లోపంవల్ల శరీరంలో కలిగే మార్పులు

ప్రాణవాయు లోపం (హైపోక్సియా))వల్ల శరీరపు ముఖ్య కార్యకలాపాలలో అనేక రకాల కలతలు వస్తాయి. ఈ విషయమై శాస్త్రజ్ఞులు చాలకాలంగా పరిశోధనలు జరుపుతున్నారు. ఇటీవల మానవుడు రోదసిలోకి చొరబడటంతో దీనిపై శాస్త్రజ్ఞుల ఆసక్తి ఎక్కువైంది.

ఈ ప్రాణవాయులోపమనేది రెండు రకాలు- బహిర్గతము, అంతర్గతము. బహిర్గతమైన ప్రాణవాయులోపమంటే మనచుట్టూవున్న వాతావరణంలో ప్రాణవాయువు తక్కువగా వుండటం. ఉదాహరణకు ఎత్తయిన పర్వతాల మీద, రోదసిలోనూ ప్రాణవాయువు తక్కువగా వుంటుంది అంతర్గతమైన ప్రాణవాయులోపం అంటే, శరీరంలోని వివిధ అవయవాలు సరిగా పని చేయకపోవడం మూలంగా ప్రాణవాయు కొరత వర్ధడటం. ప్రాణవాయు లోపంవల్ల ముందు దెబ్బతినేది మెదడు. అంటే కేంద్ర నాడీమండలం.

అయినప్పటికీ యీ ప్రాణవాయు లోపమనేది కేంద్ర నాడీమండలాన్ని వేరు వేరు విధాలుగా దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, మనిషి మూడువేల మీటర్ల ఎత్తుగల పర్వతాన్ని ఎక్కాడనుకోండి. అంతవరకూ శరీరం అతనికి ప్రాణవాయువు లోపం కలుగకుండా చేస్తుందిగాని అతడు ఇంకాఎక్కువ ఎత్తుకుపోతున్న కొలదీ అక్కడి ప్రాణవాయువు మరింత తగ్గిపోతూ వుంటుంది. శరీరంమీద యీ కొరత ప్రభావం ఎక్కువ కలిగినమవుతుంది.

ఏమైనా ఎత్తు ఎక్కినప్పుడువర్ధడే ప్రాణవాయువులోపం శరీరానికి పెద్ద ప్రమాదకరమైనదిగా భావించబడటం లేదు- ప్రఖ్యాత రష్యన్ శరీరశాస్త్రజ్ఞులయిన ఇవాన్ పావ్‌లోవ్, శరీరంలోని కేంద్ర నాడీమండలం, ప్రత్యేకించి దాని ఉన్నతశాఖలు (మెదడు పైపొర), స్వతః సిద్ధంగా నెరవేర్చే నష్టపరిహారక కార్యకలాపాల మూలముగా శరీరం అన్ని రకాల ప్రాణవాయు కొరతలను ఎదుర్కొగల్గుతుందని తెలుసుకున్నారు.

అందుచేతనే అయిదువేల మీటర్లు ఏడువేల మీటర్లు ఎత్తుఎక్కే పర్వతారోహకులు అక్కడవుండే ప్రాణవాయు కొరతకు అలవాటు పడుతున్నారు. దానిని పూర్తిగా అయించగల్గుతున్నారు

రోదసీ యాత్రికులకిచ్చే శిక్షణలో కూడ యీవిషయం రుజువైంది.

పర్వత ప్రాంతాలలో నివసించేవారు చాలకి బాగా అలవాటుపడి వుంటారనేది మనకు తెలిసిన సంగతే. మొదటిసారిగా పర్వతం ఎక్కేవారికంటే వారు అతి సులువుగా ఎక్కుతారు- వారిలో ప్రాణవాయు కొరతను తట్టుకునేశక్తి మనకంటే ఎక్కువగా వుంటుంది-

మెక్సికోలో జరగబోయే ఒలింపిక్ ఆటలు పోటీలు సముద్రమట్టానికి 2,200 మీటర్ల ఎత్తున జరుగుతాయి గనక, వాటిలో పాల్గొనడానికి వెళ్ళే క్రీడాకారులు ఎత్తయిన పర్వత ప్రాంతాలలో తర్ఫీదుపొందుతున్నారు. ఉన్నత ప్రదేశాలలోని వాతావరణానికి తమశరీరాలను అలవాటుపడేట్లు చేసుకోవడమే వారి ఉద్దేశం.

ప్రాణవాయు పనుచేదిల్లప్పుడూ శరీరానికి హానిచేయదు. కాని వ్యాధులలో అది ఉపశమనంకూడా చేస్తుందన్న ప్రయోగాలవల్ల రుజువైంది.

ఒక దశాబ్దం క్రితమే, సోవియటు ఎకడమిషియన్ బిలోలాయ్ నిరోధిత ఊపిరితిత్తుల వ్యాధికి, కాన్సర్ రకాల మానసిక వ్యాధులకు ఎత్తయిన ప్రదేశాలలో వుంచడం అనే చికిత్సను సిఫారసు చేశారు. అలాంటి రోగులతో వివిధ ప్రయోగాలుచేసిన మీదట ఆయన ఆ నిర్ణయానికి వచ్చారు. క్రిమియాలో 1965 అక్టోబరులో జరిగిన గోష్ఠిలో, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు, ఉన్నత ప్రదేశాలలో వుండటమనేది మంచి చికిత్సఅనిఆర్మేనియన్ శాస్త్రజ్ఞులు చెప్పారు.

సోవియటు వైద్యశాస్త్రపరిషత్తుకు చెందిన క్లినికల్ వైద్య పరిశోధక సంస్థలోని శాస్త్రజ్ఞులుజరిపిన పరిశీలనలవల్ల రక్తపుపోటు వ్యాధి మొదటి రెండు దశలలోనూ ఆరోగ్యాని, ఇన్సిక్, బుల్ నరస్సు తీరావున్న వర్షశీతోష్ణ వాతావరణంలో వుంచితే ఆవ్యాధి నయమవుతుందని తెలిసింది. అంతువులతోనూ, మనుష్యులతోనూ అనేక ప్రయోగాలు జరిపినమీదటనే వారా నిర్ణయానికి వచ్చారు. రక్తపోటువ్యాధితో బాధపడేవారు 16-18 వందలమీటర్లఎత్తుగల పర్వతాలమీద వేసవికాలంలో ఒక నెలరోజులువుంటే, ఎంతో మెరుగవుతుంది. వారికివుండే తలనొప్పి, చెవులలో ధ్వనిపోయాయి, రక్తపుపోటు తగ్గింది.

రాకిపోకలు

కేంద్రమంత్రి హైదరాబాదు సందర్శన

కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఏప్రిల్ 22న. ఉదయం 11గం. కు విమానంలో ఢిల్లీనుండి హైదరాబాదువస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 3గం కు కారులో నంగారెడ్డి జయలు దేరివెళ్తారు. అరాత్రి 8గం కు హైదరాబాదు చేరుకుంటారు 23మధ్యాహ్నం గం. 2-50కు విమానములో ఢిల్లీకి జయలు దేరివెళ్తారు. హైదరాబాదులో వీరికి లేక్ వ్యూ అతిథిగృహంలో బస ఏర్పాటుచేయబడుతుంది.

శాసనమండలి అధ్యక్షుని పర్యటన

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఏప్రిల్ 23న విజయవాడకు జయలు దేరివెళ్తారు. మర్నాడు గుంటూరు సందర్శిస్తారు 25న గుడివాకను సందర్శిస్తారు 26న తిరిగి రాజధానికి చేరుకుంటారు.

డా. కె. ఎల్. రావు హైదరాబాదు సందర్శన

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా స్టేట్ మంత్రి డా. కె. ఎల్. రావు ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 11 గం.లకు విమానంలో ఢిల్లీనుండి హైదరాబాదుకు వస్తారు- ఆరోజు ఉ 11-30గం కు కారులో విజయవాడకు జయలుదేరుతారు- 25వ తేదీ ఉ. 10గం-కు తిరిగి విజయవాడనుండి హైదరాబాదుకువచ్చి, ఆరోజు సా- 5-15గం-కు విమానంలోఢిల్లీకి జయలుదేరివెళ్తారు- హైదరాబాదులో వుండే సమయంలో వీరు లేక్ వ్యూ అతిథిగృహంలో బస ఏర్పాటుచేయబడుతుంది.

ఎక్స్‌రే బొమ్మలు తియ్యడానికి కొత్త బిటిష్ పరికరాలు

లండన్, ఏప్రిల్ 20

రోగి ఎక్కువసేపు ఎక్స్‌రే బొమ్మ తీసే పరికరం ఎదుట ఉండవలసిన అవసరంలేకుండా చక్కటి ఎక్స్‌రే బొమ్మలను తియ్యడానికి ఉపయోగపడే కొత్తపరికరాలను ఇంగ్లీష్ ఎలెక్ట్రికల్ వాల్వ్ కంపెనీ లిమిటెడ్ తయ్యారు చేసినది. ఎక్స్‌రే బొమ్మలు పెద్దవిగా తెయ్యడానికి బొమ్మలు బాగా కనపించేట్లు తెయ్యడానికి కూడా యీ పరికరాలు ఉపయోగపడుతవి ఇప్పుడు వాడుకలో ఉన్న ఎక్సరే పరికరాలకంటే ఎక్కువగా డాక్టర్లకు ఈ కొత్త పరికరాలు ఉపయోగపడుతవి.

మహబూబ్ నగర్ గ్రామదాన తూఫాన్ యాత్ర

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20

6 ఏప్రిల్ నుండి 18 ఏప్రిల్ వరకు జాతీయ సప్తాహ సందర్భముగా మహబూబ్ నగర్ జిల్లాలో నాగర్‌కర్నూలు మరియు అచ్చంపేట తాలూకాలయందు గ్రామదాన, మద్యనిషేధ, గ్రామ స్వరాజ్యము, మున్నగు కార్యక్రమాలు జరుపబడినవి. జిల్లా సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ మరళి వెంకటశేషశర్మ, లింగవరం శ్రీనివాసరావుగారు, బి. రంగయ్య, భూదాన గ్రామదానతత్వము గూర్చి ప్రసంగించారు. ఇంతకుపూర్వము అచ్చంపేటతాలూకాలో 80 గ్రామదానాలు లభించినవి; ఈ సప్తాహ సందర్భముగా అచ్చంపేట తాలూకాలో మరినాలుగు గ్రామాలు, చౌటుపల్లి, గుంపనపల్లి, కొత్తపల్లి, తెమ్మారము. గ్రామదానాలుగా లభించినవి లోగా నిర్ణయింపబడిన ప్రకారము "మే" మాసములో శ్రీ జయప్రకాశ్ నారాయణగారికి 800 గ్రామదానాలు సమర్పింపజేయుటకు జిల్లా సర్వోదయ ప్రముఖులు ప్రయత్నిస్తున్నారు. అచ్చంపేట తాలూకాలోని మొత్తం గ్రామదానాలు ప్రఖండ్ గ్రామదాన కేంద్రము గానిర్మాణము చేయుటకు తాలూకా కేంద్రములో ఒకకార్యాలయము ఏర్పాటు చేయబడినది.

సెంట్రల్ రైల్వే - టెండర్ నోటీస్

మన్మాడ్-సికింద్రాబాద్ మరియు పర్భని-పర్లీ వైద్యనాథ్ సెక్షన్‌లలో దిగువ ప్రదేశములకు టాక్ మెయింటెనెన్సు కొరకు క్యాలెస్టు సరళకూ మరియు క్యాలెస్టు రైళ్ళలో నింపుటకు 30-4-66 మధ్యాహ్నం 12-00 గం. వరకు డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

వ. సం.	ప్రదేశం	కోరబడిన పరిమాణం	చెల్లించవలసిన కోరబడు పైకం	పని యొక్క అంచనా విలువ
1	2	3	4	5
1.	హాగర్‌సోల్ స్టేషన్ యార్డు	8,00,000 Cft (8496 m3)	1,800/-	72,000/-
2.	మన్మాడ్‌రోడ్ స్టేషన్ యార్డు	8,00,000 Cft (8496 m3)	1,800/-	72,000/-
3.	పైడ్‌గామ్ స్టేషన్ యార్డు	8,00,000 Cft (8496 m3)	1,800/-	72,000/-
4.	లింబాగామ్ స్టేషన్ యార్డు	8,00,000 Cft (8496 m3)	1,800/-	72,000/-
5.	గంగఖేడ్ స్టేషన్ యార్డు	8,00,000 Cft (8496 m3)	1,800/-	72,000/-
6.	*సకానా-పాలుస్టేషన్ల మధ్య	3,00,000 Cft (8496 m3)	1,500/-	60,000/-
7.	*ఇందల్ వాయ్ - డిచ్‌పల్లి స్టేషన్‌లమధ్య	3,00,000 Cft (8496 m3)	1,500/-	60,000/-
8.	*కిలోమీటర్లు 564/10 & 565/15ల మధ్యన (వదియారం-మాసాయ్‌పేట స్టేషన్‌లమధ్య)	1,00,000 Cft (2832 m3)	5,00/-	20,000/-
9.	*కిలోమీటర్లు 592/11 & 606/16ల మధ్యన (మేడ్‌చల్-బొల్లారం స్టేషన్‌ల మధ్యన)	1,25,000 Cft (3540 m3)	625/-	25,000/-
10.	*కిలోమీటర్లు 607 నుండి 619/11ల మధ్యన (బొల్లారం-సికింద్రాబాద్ స్టేషన్‌ల మధ్యన)	2,00,000 Cft (5664 m3)	1,000/-	40,000/-

* 6 నుండి 10 అంశములవరకు మార్గం టాక్ పైడ్ పెంట్ రెయిల్‌గాఫ్ స్థంభాలమధ్యన సరళరా చేయవలెను. మరియు కంట్రాక్టర్ లోడింగ్ చేసే అవసరంలేదు.

టెండర్ ఫారములు (మార్చుటకు వీలులేనివి) ప్రతిదాని ఖరీదు రు. 2/- పోస్టుద్వారా 30-4-1966 మధ్యాహ్నం 16-00 గం. వరకు పంపబడును. మరియు వ్యక్తిగతముగా 29-4-66 మధ్యాహ్నం 12-00 గం. వరకు యివ్వబడును. టెండర్లు 30-4-66 సాయంత్రం 15-30 గం.కు తెరువబడును. తదితర వివరములు, కోరేయెడల డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

లేవ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

దర్శకత్వం: సి. పుల్లయ్య
సంగీతం: ఘంటసాల

తా: యన్.టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, రోజారమణి.

సాగర్ హైదరాబాద్ — **అంజలి** సికింద్రాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30
2వ వారం లక్ష్మీటాకీస్-(వరంగల్)
--పూర్ణ పిక్చర్స్ నిర్మిత

Printed printed and published by W. Seetharama Reddy M. A. for the Golkonda publications, Ltd at Golkonda printing press Hyderabad (A.P.)